## ప్రభుత్వ పాఠశాలలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు,ఎమ్మెల్యే శంకరయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అభినందనలు..

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈరోజు ఫోన్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మంత్రికి ఫోన్ చేసి అభినందించారు. "మీ కృషి, మీ సహకారం, మీ సలహాతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కింది" అని ముఖ్యమంత్రికి మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు మీ అనితరసాధ్యమైన సహకారంతోనే ఈ సంవత్సరంలో సాధ్యమైందని తెలిపారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే నాపై, కేటీఆర్‌పై అక్రమ కేసులు

నిజామాబాద్‌లో ఇవాళ జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. మాది భయపడే రక్తం కాదని, భయపెట్టే రక్తమని చెప్పారు. తాము ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు. ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. బరువు ఎత్తుకున్నోడు ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు. తాము పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లమని, గట్టిగా నిలబడుతామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు..

నితీష్ అద్భుత సెంచరీని చూసి తాము గర్విస్తున్నామని తెలిపారు. కుటుంబం గర్వపడేలా నితీష్ సంకల్ప విజయంతో వారి త్యాగాలకు ప్రతిఫలమిచ్చారని అన్నారు. నితీష్ తన కుటుంబాన్ని తెలుగు సమాజాన్ని గర్వించేలా చేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు.. నితీష్ అధిరోహించాలంటూ నారా భువనేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.

### మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ ..

కాగా.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఎంపికైన తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ అద్భుతంగా రాణిస్తున్నారు. ఆసీస్‌తో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో అజేయ శతకం (105 బ్యాటింగ్) ద్వారా రికార్డ్ నెలకొల్పాడు. తద్వారా జట్టును ఫాలోఆన్ నుంచి కూడా గట్టెక్కించాడు. వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి ఎనిమిదో వికెట్‌కు 127 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో మూడో రోజు శనివారం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358/9 స్కోరుతో నిలిచింది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ కొట్టడం ద్వారా రేర్ క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు నితీష్ రెడ్డి. టెస్టుల్లో అత్యంత పిన్న వయసుల్లో శతకం బాదిన వారిలో 3వ స్థానంలో నిలిచాడు. 21 ఏళ్ల 216 రోజుల వయసులో నితీష్ ఈ మార్క్‌ను చేరుకున్నాడు. ఈ లిస్ట్‌లో మాజీ క్రికెటర్ అజయ్ రాత్రా టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఆయన 20 ఏళ్ల 150 రోజుల వయసులో భారత్ తరపున లాంగ్ ఫార్మాట్‌లో సెంచరీ కొట్టాడు. బంగ్లాదేశ్ క్రికెటర్ అబుల్ హసన్ (20 ఏళ్ల 108 రోజుల వయసు) ఈ జాబితాలో సెకండ్ ప్లేస్‌లో ఉండగా.. నితీష్ మూడో స్థానంలో నిలిచాడు. దీంతో మరో రికార్డును కూడా నితీష్ తన ఖాతాలో వేసుకున్నాడు.

## కాంగ్రెస్ ఊదరగొట్టిన మార్పు ఇదేనా.. రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్..

కేజీబీవీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పది మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైన దుస్థితి. కల్తీ ఆహారం తిని వాంకిడి గురుకుల విద్యార్థిని మరణించిన ఘటన మరువకముందే ఇలాంటివి పునరావృతం కావడం సిగ్గుచేటు. ఒకప్పుడు గురుకులాల్లో సీట్ల కోసం క్యూ కట్టేవారు. ఇప్పుడు అదే గురుకులాల నుంచి ఇంటి బాట పట్టేందుకు విద్యార్థులు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ఊదరగొట్టిన మార్పు ఇదేనా?. కన్న బిడ్డల ఆవేదన చూడలేని తల్లిదండ్రులు గురుకులాల నుంచి బిడ్డలను తీసికెళ్లిపోతున్నారు. ఏడాదిలో మీ పాలనా వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది?. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి ఉండి భావి భారత పౌరుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారు. మీ చేతగాని పాలన గురుకుల విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి, విద్యార్థుల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా" అంటూ ట్వీట్ చేశారు.

## అప్పులు చేయడంలో చంద్రబాబు దిట్ట : మాజీ మంత్రి బుగ్గన

వైసీపీ హయాంలో కేవలంలో 13 శాతం మాత్రమే అప్పులు చేయగా కూటమి ఆరు నెలల కాలంలో 22.6 శాతం అప్పులు చేసిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు కావడం లేదని బుగ్గన ఆరోపించారు. చేనేత రుణాలు మాఫీ,పుట్టిన ప్రతీ బిడ్డకు మహాలక్ష్మి పథకం కింద డబ్బుల హామీ ఎంతవరకు వచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజన్ డాక్యుమెంట్ పేరిట ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టారని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం అటకెక్కిందని వాపోయారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఊసు ఎత్తడం లేదని విమర్శించారు. దీపం పథకానికి రూ. 3,955 కోట్లు అవసరముండగా బడ్జెట్‌లో రూ. 895 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు కాకుంటే నిలదీస్తానని కూటమిలో ఉన్న నేత గతంలో వివరించారని, అదే నేత ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారో తెలుపాలని డిమాండ్ చేశారు. వైసీపీ 12 లక్షల కోట్లు అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేసి కూటమి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం 7లక్షల22 వేల కోట్లు మాత్రమే గత ప్రభుత్వం అప్పులు చేసిందని లెక్కలు చూపించారని తెలిపారు. ఇందులో కూడా గత టీడీపీ చేసిన అప్పులే సగం వరకు ఉన్నాయని ఆరోపించారు.

## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ప్రకటన

ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ... మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మీ సహకారం వల్ల తిరిగి ప్రారంభమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

ఢిల్లీ:ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

## ఉత్తర గాజాలోని ఆస్పత్రిపై ఇజ్రాయెల్ దాడి

ఇజ్రాయెల్ బలగాల దాడిలో ఆస్పత్రిలోని కొన్ని భాగాలు నాశనమయ్యాయి. ఆస్పత్రి సర్జికల్ విభాగాలు, ల్యాబొరేటరీలు, ఎమర్జెన్సీ యూనిట్ మొత్తం కాలిపోయాయని ఆస్పత్రి అధికారులు చెప్పారు. దాంతో ఆస్పత్రిలో సేవలు నిలిచిపోయాయి. ఈ దాడి ప్రజల ఆరోగ్య సంరక్షణను తీవ్రంగా ప్రభావితం చేసింది. అయితే ఈ ఆరోపణలను ఖండించింది. కమల్ అద్వాన్ ఆస్పత్రి హమాస్ గ్రూపు స్థావరంగా ఉపయోగించబడుతోందని, అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంది. నిఘా వేసిన తర్వాతే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ దాడికి, అగ్నిప్రమాదానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దాడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకారం ఈ దాడి ఉత్తర గాజాలోని చివరి ప్రధాన ఆరోగ్య సదుపాయంలో కూడా సేవలు అందుబాటులో లేకుండా చేసింది. దాడి సమయంలో ఆస్పత్రిలో 60 మంది ఆరోగ్య కార్యకర్తలు, 25 మంది క్రిటికల్ పరిస్థితిలో ఉన్న రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపింది.ఉత్తర గాజాలోని ఆస్పత్రిపై ఇజ్రాయెల్ దాడి ఎ ఇజ్రాయెల్ రక్షణ దళాలుఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై దాడి చేశాయి. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్ దళాలు ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకుని రోగులను అక్కడి నుంచి ఖాళీ చేయమని ఆదేశించాయి. నిఘా వేసిన తర్వాతే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ దాడికి, అగ్నిప్రమాదానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దాడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకారం ఈ దాడి ఉత్తర గాజాలోని చివరి ప్రధాన ఆరోగ్య సదుపాయంలో కూడా సేవలు అందుబాటులో లేకుండా చేసింది. దాడి సమయంలో ఆస్పత్రిలో 60 మంది ఆరోగ్య కార్యకర్తలు, 25 మంది క్రిటికల్ పరిస్థితిలో ఉన్న రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపింది.

## ఎక్కడి నుంచి వచ్చామనేది కాదు.. నితీష్‌పై పవన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: బాక్సింగ్ డే టెస్ట్‌లో సెంచరీతో ఓవర్‌నైట్ హీరోగా మారిపోయాడు నితీష్ కుమార్ రెడ్డి. ఈ తెలుగు తేజంపై నలువైపుల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియా గడ్డ మీద స్టార్క్, కమిన్స్, లియాన్, బోలాండ్ లాంటి భీకర బౌలింగ్ అటాక్‌ను ఎదుర్కొని ఈ రేంజ్‌లో చెలరేగడం మామూలు విషయం కాదని అంటున్నారు. డెబ్యూ సిరీస్‌లోనే ఫారెన్ టూర్‌లో ఇంతగా సక్సెస్ అవడం.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫెయిలైన చోట అద్వితీయ బ్యాటింగ్‌తో టీమ్‌ను కాపాడటం గ్రేట్ అంటూ పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. నితీష్ బ్యాటింగ్‌ను మెచ్చుకున్న జాబితాలో తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా చేరారు. ఎప్పుడు వచ్చామనేది ముఖ్యం కాదంటూ తెలుగోడి నాక్ మీద ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ ఏమన్నారో ఇప్పుడు చూద్దాం..

### ఏం చేశామనేదే ముఖ్యం




'భారత్‌లోని ఏ ప్రాంతం నుంచి వచ్చారనేది ముఖ్యం కాదు. కానీ దేశానికి మీరేం చేశారు అనేదే కీలకం. నితీష్.. నువ్వు మన దేశాన్ని గర్వించేలా చేశావ్. ఆస్ట్రేలియా గడ్డ మీద అత్యంత పిన్న వయసులో సెంచరీ బాదిన భారతీయుడిగా నువ్వు నిలవడం గొప్ప విషయం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ప్రసిద్ధ మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియంలో జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్‌లో నువ్వు బాదిన 114 పరుగుల నాక్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇలాగే ఆడాలి. టీమిండియా తరఫున మరెన్నో వరల్డ్ క్లాస్ రికార్డులను అందుకోవాలి. దేశ గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలి. ఇక్కడి యువతకు నువ్వు స్ఫూర్తివంతంగా నిలవాలి. స్పోర్ట్స్‌ను కెరీర్‌గా మలచుకొని ప్యాషన్‌తో వాళ్లు ఎదిగేలా ఇన్‌స్పిరేషన్‌గా ఉండాలి. ఈ సిరీస్‌ను భారత్ గెలుచుకోవాలని కోరుకుంటున్నా' అని సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌లో పవన్ రాసుకొచ్చారు.

## తెలుగు భాష పరిరక్షణ కోసం కృషి

మొదటి పేజి తరువాయి

కానీ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాజులెందరో ఉన్నారని గుర్తుచేశారు. నన్నయ్య, తిక్కన్న, ఎర్రన్న పేర్లను ప్రస్తావించకుండా తెలుగు భాష గురించి మాట్లాడలేమని అన్నారు. ఆ తర్వాత అనేక మంది మహానుభావులు తెలుగు భాష పరిరక్షణకు పాటుపడ్డారని ఉద్ఘాటించారు. రాజకీయంగా నేతల మధ్య సైద్ధాంతిక విభేదాలు ఉన్నా.. భాష కోసం అందరూ కలిసి నడవాలని సూచించారు. తెలుగు భాష కోసం చేపట్టిన యజ్ఞంలో తాను కూడా భాగస్వామిగా నడుస్తానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

### మాతృభాషకు పిల్లలను దూరం చేయొద్దు:జేడీ లక్ష్మీనారాయణ

తెలుగు భాష రాగానుయుక్త భాష, హృదయంలో నుంచి వచ్చే భాష అని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో జేడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తెలుగు భాష గొప్పదనం గురించి అందరికీ తెలిస్తేనే.. పని చేస్తామని అన్నారు. రాజకీయ నాయకుల పాత్ర ఇందులో చాలా ముఖ్యమైనదని చెప్పారు. మాతృభాష విషయం గురించి రాజకీయ పక్షాల్లో అవగాహన వస్తేనే మార్పు వస్తుందని తెలిపారు. భాష గొప్పతనం ప్రాచీనతను బట్టి ఉండదు.. కళలు, సమాజంపై ప్రభావాన్ని బట్టి భాష గొప్పతనం ఉంటుందన్నారు. ఉర్దూ భాష ప్రేమ, విషాదాలను పంచడంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుందని చెప్పారు. మన ప్రయత్నం చేయకుండా సాధారణంగా మాట్లాడే భాష మాతృభాష అని తెలిపారు. మన భాషను ఎందుకు పరిరక్షించుకోవాలో ముందు ప్రజలకు తెలియచెప్పాలన్నారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని అర్థం చేసుకోవాలని చెప్పారు. అమ్మలో ఉన్న కమ్మదనం మరే భాషలో ఉండదన్నారు. మాతృభాషకు మన పిల్లలను దూరం చేయొద్దన్నారు. పసితనంలో మన భాషను తీసివేస్తే భ్రూణ హత్యతో సమానంగా భావించాలని చెప్పారు. వేరే భాషను బలవంతంగా ప్రవేశ పెట్టే విధానానికి తల్లిదండ్రులు స్వస్తి పలకాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం వద్దంటే.. ఇంగ్లీష్ భాషను వ్యతిరేకించినట్లు కాదన్నారు.ఐదోతరగతి లేదా ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని



చెప్పారు. భాష పట్ల సహజత్వం ఉండాలే తప్ప.. కృత్రిమ భాష కరెక్టు కాదని అన్నారు. దీని వల్ల వారి వ్యక్తిత్వానికి ఇబ్బంది కలగడమేగాకుండా, బట్టీ బట్టీ మాట్లాడే పరిస్థితి వస్తుందన్నారు. కంప్యూటర్ ఆధునీకరణ సబ్జెక్టు వస్తే.. తెలుగువాళ్లం సొంతం చేసుకు న్నామన్నారు. అమెరికాకు వెళ్లి ఉన్నత స్థానాల్లో ఉన్నా వారిలో చాలామంది మన తెలుగువారు ఉన్నారని గుర్తుచేశారు. పద్యస్తం, కంఠస్తం కారణంగా జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుందన్నారు. అల్జీమర్స్, నత్తి వంటివి పోవడానికి తెలుగు భాష ఒక ఔషధమని చెప్పారు. భాషా సంస్కృతి, చమత్కారం పోవడం వల్ల చిన్న విషయాలకే ఇంట్లో గొడవలు అవుతున్నాయన్నారు. మాతృభాషలో సాధికారికత వస్తే. ఏ భాషలో అయినా రాణించగలమని తెలిపారు. తెలుగు భాష కోసం ఉద్యమించాల్సిన అవసరం లేదు.. ఉపక్రమిద్దామని పిలుపునిచ్చారు. తల్లిపాలకు , డబ్బా పాలకు ఉన్నంత తేడా మాతృభాషకు, పరాయి భాషకు ఉందన్నారు. తల్లిదండ్రులు కూడా వాడుక బాషగా తెలుగు పదాలనే పిల్లలకు వివరించాలని చెప్పారు. రాజకీయ నాయకులు పార్టీలను పక్కన పెట్టి.. తెలుగు భాష అభివృద్ధి, పరిరక్షణ కోసం పాటుపడాలని జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## రేవంత్ ప్రభుత్వానికి డెడ్‌లైన్ పెట్టిన బండి సంజయ్..

మొదటి పేజి తరువాయి

50 వేల ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ ప్రభుత్వం చెప్పుకుంటుందని అన్నారు. ఇవాళ(ఆదివారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో బండి సంజయ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. సంక్రాంతిలోపు ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీ ఏమైందని నిలదీశారు. 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చే వరకు ఆందోళన చేస్తామని బండి సంజయ్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు.

### ఎమ్మెల్సీ కవిత ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి: మెదక్ ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి జిల్లా: బీసీలపై బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. సంగారెడ్డిలో ఇవాళ(ఆదివారం) సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతలను భయపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదు చేసిన కేసుకు బీజేపీకి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఎన్నికల కమిషన్, ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా దేశ సంపదను విదేశాలకు పంపినందుకు కేటీఆర్‌పై కేసు నమోదు అయిందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. బీసీలకు ఎమ్మెల్సీ కవితకు ఏం



సంబంధమని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీసీలకు పది మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండగా రెండు, మూడు మాత్రమే ఇచ్చారని.. అప్పుడు కవిత నోరు ఎందుకు మూత పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని విమర్శించారు. బీసీల పట్ల నిజాయతీ ఉంటే ప్రతిపక్ష నేత లేదా పార్టీ అధ్యక్ష పదవి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాడు బీసీ కులగణన గురించి కవిత ఎందుకు మాట్లాడలేదు.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## సంక్రాంతిలోపే భూ భారతి!

మొదటి పేజి తరువాయి

భూభారతికి సంబంధించి సీసీఎల్ఏ మూడు రకాల ప్రతిపాదనలు రూపొందించింది. ఒకటి.. భూభారతి ప్రధాన శీర్షికగా సీఎం చిత్రం, రాష్ట్ర ప్రభుత్వ లోగోతో కీలక అంశాలన్నీ కనిపించేలా చేయడం.. మరొకటి.. సీఎం, డిప్యూటీ సీఎం చిత్రాలను జోడించి కీలక అంశాలన్నీ తొలి పేజీలో కనిపించేలా చేయడం.. ఇంకొకటి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులువుగా తెలుసుకునేలా, ఎక్కువ మంది పరిశీలించే అంశాలన్నీ ఒకే చోట కనిపించేలా చేయడం! ఇలా మొత్తమ్మీద ప్రాథమికంగా మూడు రకాల ప్రతిపాదనలను రూపొందించారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌లో 33 మాడ్యుల్స్ ఉండగా భూభారతిలో వాటిని ఆరుకు కుదించారు. 11 కాలమ్స్‌తో కొత్తగా భూభారతిలో పహణీని పునరుద్ధరించడంతో ఈ వివరాలు కూడా పోర్టల్ ద్వారా తెలుసుకునేలా డిజైన్ చేస్తున్నారు. తొలుత నమూనా అంశాలతో పోర్టల్ డిజైన్‌లు చేస్తున్నారు. ఆపరేషనల్ గైడ్‌లైన్స్ వచ్చాక పూర్తి స్థాయి పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందుకోసం రెవెన్యూ శాఖ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీసీఎల్ఏ, ఎన్ఐసీ నేతృత్వంలో అధికారులు ప్రతి అంశాన్ని రైతుల కోణంలో పరిశీలించి డిజిటల్ ప్లాట్‌ఫాం ఎలా ఉండాలనేదానిపై కసరత్తు చేస్తున్నారు. తొలి పేజీలో ఏయే అంశాలు కనిపించాలి? ప్రజలకు సులువుగా, యూజర్‌ఫ్రెండ్లీగా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మూడు రకాల ప్రతిపాదనలు సీసీఎల్ఏ సిద్ధం చేసింది. వీటిని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి పంపనుంది. సీఎం ఆమోదం పొందిన వెంటనే ఆచరణలోకి తీసుకురానున్నారు. గవర్నర్ నోటిపై చేసిన వెంటనే భూభారతి-2024 అమల్లోకి రానుంది. ఈ ప్రక్రియ అంతా సంక్రాంతి లోపే ముగించేసి అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూభారతి చట్టంపై ఇప్పటికే ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చట్టం అమల్లోనూ లోటుపాట్లు, విమర్శలకు తావులేకుండా ఉండేలా నిబంధనల రూపకల్పన చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సీసీఎల్ఏ అధికారులు అంశాల వారీగా మార్గదర్శకాలపై దృష్టిసారించారు. గ్రామ స్థాయి రెవెన్యూ సిబ్బంది జాబ్‌చార్ట్‌తోపాటు, భూభారతి-2024 చట్టం అమలుకు సంబంధించి



కీలక అంశాల విషయంలో నిబంధనల రూపకల్పనలో అధికారులు తలమునకలై ఉన్నారు. జనవరి మొదటి వారంలోపు గవర్నర్ నోటిపై చేసే అవకాశం ఉందని భావిస్తున్న సీసీఎల్ఏ అధికారులు.. ఈలోపు ఆపరేషనల్ గైడ్‌లైన్స్ రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారసత్వ బదిలీ కాకుండా మిగిలిన భూలావాదేవీల విషయంలో, సాగులో ఉండి హక్కు పత్రాలు లేని సుమారు 10 లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులకు హక్కు పత్రాలు ఎలా ఇవ్వాలి? 1971కి ముందు పాస్‌పుస్తకాలు ఉండి, 2020 ధరణిలో పాస్‌పుస్తకాలు రాని వారికి భూ భారతి చట్టంలో పాస్‌పుస్తకాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇలాంటి సమస్యలపై న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ఉండేలా నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. లావోని పట్టా, 38-ఈ సర్టిఫికెట్, 13-బి సర్టిఫికెట్, ఓఆర్‌సీ, సేల్ సర్టిఫికెట్ ద్వారా హక్కులు పొంది ఉన్న వారు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి ఇలాంటి వారికి పాస్‌పుస్తకాలు ఇచ్చేలా భూభారతి చట్టంలో అవకాశం కల్పిస్తున్నందున మార్గదర్శకాల్లో స్పష్టత ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 9.24 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి పాస్‌పుస్తకాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

## పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.. రంగంలోకి అధికారులు

మొదటి పేజి తరువాయి



కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టంచేశారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వస్తున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

### యూనివర్సల్ బయో ఫ్యుయల్ కంపెనీ మూసివేత

యూనివర్సల్ బయో ఫ్యుయల్ కంపెనీపై కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో తనిఖీలు చేయాలని కాకినాడ పీసీబీ అధికారులకు ఆదేశించారు. ఈనెల 21న చేపట్టిన తనిఖీల్లో ముడిపదార్థాల కింద వాడే పాం ఫ్యాటీ యాసిడ్‌లో కల్తీ చేసినట్లు నిర్ధారణ చేశారు. ముడి సరుకు ధరలు పెరగడంతో కల్తీ రసాయనం వాడినట్లు పీసీబీ అధికారులు తేల్చారు. ఈనెల 24న ఫ్యాక్టరీని అధికారులు మూసివేశారు. త్వరలో సమగ్ర స్థాయిలో విచారణ చేపడతామని పీసీబీ అధికారులు తెలిపారు.

### ఆ తాబేళ్లు మరణంపై విచారణ చేపట్టాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణంపై విచారణ చేపట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ బీచ్ రోడ్, ఏపీఐఐసీ, వాకలపూడి ప్రాంతాల్లో అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లు అత్యధిక సంఖ్యలో మరణిస్తున్నాయని చెప్పారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణానికి కారణాలపై విచారణ జరిపి ఇందుకు కారణం అవుతున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ చిరంజీవి చౌదరికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# ట్రాక్టర్ బోల్తా. పదిమందికి.గాయలు...

## గాయపడిన వారిని పరామర్శించిన ముంటిమడుగు కేశవరెడ్డి




గార్లదిన్నె **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కమలాపురం క్రాస్ వద్ద ఆదివారం ఉదయం ట్రాక్టర్ బోల్తా పడి పదిమంది కూలీలు గాయపడ్డారు. గాయపడిన వారిని అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపిసీనియర్ నాయకులు శింగనమలనియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆస్పత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. అధైర్యపడకండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు . మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యం కు తెలియజేశారు.

# ప్రగతి పథంలో తొండూరు హైస్కూల్

## 62వ వార్షికోత్సవ సంబరం





తొండూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** మండల పరిధిలోని తొండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. ఆరేళ్ల క్రితం 200 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 365 కు చేరింది . ప్రతి సంవత్సరం ఈ పాఠనాల పదవతరగతిలో చక్కటి ఫలితాలను సాధిస్తోంది. గత రెండు విద్య సంవత్సరాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఎన్-వైష్ణవి 575 మార్కులతో ఎస్.గౌతమ్ 577 మార్కులతో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవతరగతిలో 57 మంది విద్యార్థులున్నారు. జూలై 1 వ తేదీనుండే ఈ పాఠశాలలో ఉదయం, సాయంకాలం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక అధ్యయనా తరగతులు నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షా రంగం లోనూ ఈ పాఠశాల తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రతి సంవత్సరం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు జరిగే ఉపకార వేతనాల పరీక్ష, ఎన్. ఎమ్. ఎమ్. ఎస్ లో ఈ పాఠనాల చిన్నారులు సత్తా చాటుతుంటారు. గత సంవత్సరం ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇది నియోజక వర్గ స్థాయిలో మొదటిస్థానం, జిల్లాస్థాయిలో నాలుగోస్థానం. పాఠనాలకు అదనపు వనరులు సమకూర్చుకోవడంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపుతుంటారు. ఈ పాఠశాలలో జరిగినన్ని పూర్వవిద్యార్థుల సమ్మేళ నాలు జిల్లాలో మరి ఎక్కడ ఇటీవల జరగలేదనడంలో అతిశయోక్తి లేదు. పూర్వవిద్దా ర్థుల నుంచి, దాతల నుంచి పాఠశాలకు శుద్ధి నీటి జల ప్లాంటు పదవతరగతి విద్యాయులకు స్టడీ చెయిర్స్ స్టడీ మెటీరియల్. 50000 విలువైన స్పీకర్ సిస్టమ్, ఆటల పరికరాలు, మహాముఖద్వారం, ప్రొజెక్టర్లు ప్రింటర్, కంప్యూటర్ల వంటి అనేక అదనపు హంగులు సమకూరాయి. ఈ నేపథ్యంలో పాఠశాల డిసెంబర్ 31 న 62వ వార్షికోత్సవ సంబరాలను జరుపుకుంటోంది. పాఠశాల పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయలను, దాతలను, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సంబరాలకు ఆహ్వానించారు. పాఠశాల పూర్వ చరితను తెల్సుకొని, గతవిజయాల భక్తితో మరింత శక్తివంతంగా ముందుకు వెళ్లడానికి ఇలాంటి వార్షికోత్సవాలు ఉపకరిస్తాయని ప్రధానోపాధ్యాయలు కె.వి. సుబ్బారెడ్డి అన్నారు.

# నాకు న్యాయం చేయండి

## నడిరోడ్డులో నిరసన వ్యక్తం చేసిన మహిళ




పులివెందుల**(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పులివెందుల పట్టణ పరిధిలోని పుల్లారెడ్డి హాస్పిటల్ సమీపాన ఒక మహిళ నాకు న్యాయం చేయండి అంటూ నడిరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే తమఅన్నదమ్ములు,అధికారులు,బ్యాంకు ఉద్యోగులు, మోసం చేశారు అంటూ ఆవేదన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయండి అని ఉదయం నుండి తిండి తిప్పలు లేకుండా సాయంకాలం అవుతున్నప్పటికీ రోడ్డుపై వెళుతున్న పాదాచారులకు వాహనదారులకు ఆమె ఆవేదన తెలియజేస్తూ మానవతా దృక్పథంతో ఎవరైనా సహాయం అందిస్తారని ఆమె ఎదురుచూస్తోంది.

## తిరుమల పాదయాత్ర భక్తులకు భోజన కార్యక్రమాలు



సింహాద్రిపురం**(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** తిరుమల పాదయాత్రకు బయలుదేరిన భక్తులు సింహాద్రిపురం గ్రామానికి చేరుకోగా సింహాద్రిపురం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి భక్తులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, ప్రముఖ పారిశ్రామికవేత్త మహేశ్వర్ రెడ్డి రాత్రివేళ బస చేసేందుకు వసతి ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర భక్తులు మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన 6 మంది భక్త బృందం తిరుమల పాదయాత్రగా 30 రోజుల క్రితం బయలుదేరి శనివారం రాత్రి సింహాద్రి గ్రామం చేరుకోవడం జరిగిందని, ఆదివారం ఉదయం మళ్లీ తిరుమల పాదయాత్రకు బయలుదేరి ఏడు రోజులకు తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వారి స్వగృహానికి వెళతామని తెలియజేస్తూ వారికి భోజన సదుపాయము వసతి కల్పించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం గ్రామ భక్త బృందం పాదయాత్ర భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జ్వరాలు అదుపులో ఉన్నాయి

## సూచనలు జాగ్రత్తలు పాటించండి

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పులివెందుల సబ్ యూనిట్ పరిధిలో తాళ్లపల్లి, వేముల, నల్లపురెడ్డిపల్లి, లింగాల బిదినంచెర్ల, సింహాద్రిపురం, కోవరంగుట్టపల్లి, తొండూరు, సంత కొవ్వూరు, అర్బన్ హెల్త్ సెంటర్ నగరిగుట్ట, బాకరాపురం పరిధిలోని గ్రామాలలో ప్రస్తుతానికి విష జ్వరాలు లేవు అని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. ప్రస్తుతం ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ఉన్నట్లయితే ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏ.ఎన్.ఎం. లు మరియు ఆశా కార్యకర్తలు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా వైద్యులు ఇచ్చే సలహాలను ప్రజలు పాటించాలన్నారు, జ్వరాలు ఉన్న గ్రామాల్లో ఎప్పటికప్పుడు దోమల నివారణ కొరకు ఏ.సీ.ఎం. మరియు పైరత్రం పిచికారి చేస్తున్నామన్నారు, అలాగే అబేట్ పిచికారి చేసి లార్వాను ప్రారంభ దశలోనే నాశనం చేస్తున్నామన్నారు, సబ్ యూనిట్ పరిధిలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు లలో అందరు ల్యాబ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయితే ల్యాబ్ టెక్నీషియన్ లు వెంటనే సమాచారం మాకు తెలియజేస్తున్నారు. వెంటనే మేము సూపర్ వైజార్ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఆ గ్రామంలో పర్యటించి ఇంటింటా ఫీవర్, సర్వే లార్వా సర్వే మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిద్దయ్య తెలిపారు.

# ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు

మందమర్రి,**(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవ వేడుకలు పార్టీ శ్రేణులు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యాలయం సమీపంలో సిపిఐ జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమనాథుని






సుదర్శన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. దున్నేవారికి భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని తెలిపారు. ఎందరో కమ్యూనిస్టు యోధులు పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు యోధులు భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాలు, పోరాటాలు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ ఒకటేనన్నారు. దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీకి వారికి అండగా ఉంటూ, పోరాడుతూనే ఉంటుందని, దీనికోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందని, దానిని రూపుమాపాలంటే దేశంలో 30 శాతం ఉన్న యువత ముందుకు వచ్చి, కమ్యూనిస్టు పార్టీలో చేరాలన్నారు. మందమర్రిలో భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నాయకులు అమరుడు విటి అబ్రహం నాయకత్వంలో పోరాటం చేసి భూస్వాముల భూములను పేదల పంచిన ఘనత సిపిఐ కి దక్కుతుందన్నారు. పట్టణ ప్రజలను భూస్వాముల కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించారని గుర్తు చేశారు. అనంతరం సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు బండారి రాజేశం, ప్రేం లాల్, వెల్ది ప్రభాకర్, పెద్దపల్లి బానయ్య, ఎండి రసూల్, ఆంటోనీ దినేష్, జి సుదర్శన్ రెడ్డి, ఎగ్గేటి రాజేశ్వరరావు, రాజేష్ కుమార్ యాదవ్, ఊరకొండ శ్రీకాంత్, అజయ్, టేకుమట్ల తిరుపతి, సిహెచ్చి శర్మ, కన్నం వేణు, జువ్వాజి శ్రీనివాస్, పి కుమార్, మహిళా నాయకురాలు బొల్లం పూర్ణిమ, బియ్యాల పద్మ, ఏలిగేటి వజ్ర లు పాల్గొన్నారు.

# హెచ్ఆర్ఏ చెల్లింపులో యాజమాన్యం జాప్యం సరికాదు

## ఏఐటీయూసీని విమర్శించడం అర్ధరహితం




మందమర్రి,**(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** సింగరేణి ఏరియాలోని క్వార్టర్ లేని కార్మికులకు ఇంటి అద్దె (హెచ్ఆర్ఏ) చెల్లించడంలో యాజమాన్యం జాప్యం చేయడం సరికాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏరియాలోని కేకే ఓసిపి గని పట్టణ మున్సిపల్ పరిధిలో ఉందనే ఆధారాలు మున్సిపల్ కమిషనర్ నుండి ఏరియా ఎస్టేట్ కు వచ్చి, కార్పొరేట్ కు సైతం పంపించడం జరిగిందని, గత నెలలో నిర్వహించిన ఏరియా స్థాయి స్ట్రక్చరల్ చర్చల సమావేశంలో ఈ సమస్యను ఏరియా యాజమాన్యం దృష్టికి తీసుకుపోయిన, అనంతరం యాజమాన్యం కార్పొరేట్ కు సమస్యను రిఫర్ చేయడం జరిగిందని, కానీ కార్పొరేట్ యాజమాన్యం సమస్యను పరిష్కరించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఏదేమైనా హెచ్ఆర్ఏ విషయంపై గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటియుసి ఆందోళన చేసి, కార్పొరేట్ స్థాయిలో యాజమాన్యాన్ని ఒప్పించి, ఓసిపి కార్మికులకు హెచ్ఆర్ఏ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల ప్రతి సమస్యపై గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ యాజమాన్యంతో చర్చల ద్వారా వారిని ఒప్పించి లేదా పోరాటలు చేసేనా సాధిస్తామని, కొన్ని కార్మిక సంఘాలు పనిగట్టుకుని ఏఐటీయూసీని విమర్శించడం మానుకోవాలని హితువు పలికారు. ప్రధానంగా సిఐటియు, హెచ్ఎంఎస్ యూనియన్లు పోరాటాల ఫోజులతో ఏఐటియుసి విమర్శించడం అర్ధరహితమని తెలిపారు. కార్మికులు ఇలాంటి పనికిమాలిన యూనియన్ల మాటలు నమ్మవద్దని సూచించారు. ఏఐటియుసి యూనియన్ ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాల్లో ప్రధానమైన కార్మికుల సొంతింటి కల సాకారం, పెర్క్ పై ఐటి తిరిగి చెల్లింపు తదతర డిమాండ్లను తప్పక సాధించి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ నాయకులు సోమిశెట్టి రాజేశం, ఆంజనేయులు, పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, మట్టపర్తి వెంకటేశ్వర్లు, సివి రమణ, జి సుదర్శన్ రెడ్డి, ఆంటోని దినేష్, మైనింగ్ స్టాఫ్ నాయకుడు రాజేష్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.



### ప్రపంచ తెలుగు రచయితల

## 6వ మహాసభలలో పులివెందుల రచయితలు

పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** విజయవాడలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు ఆరవ రచయితల మహాసభలో పులివెందుల ప్రాంత రచయితలు పలువురు పాల్గొన్నారు. పులివెందులకు చెందిన మరక సూర్యనారాయణ రెడ్డి, నక్కలపల్లె కొండారెడ్డి, బలపనూరు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి ప్రపంచ మహాసభల్లో పాల్గొని తెలుగు భాష గురించి గొప్పగా చాటిచెప్పారు.

# మానవత సేవలు వర్ణతీతం




పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పులివెందుల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం 27వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు మానవతా సంస్థ అధ్యక్షులు జయరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా బి గురు ప్రసాద్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ ప్రొద్దుటూరు వారు, మరియు శ్రీ ఏ రామచంద్రారెడ్డి రిటైర్డ్ లెక్చరర్ డిగ్రీ కళాశాల వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే సభ్యుల పూర్తి సహాయ సహకారాలు అవసరమన్నారు. వారి చేతుల మీదుగా రెండు కాళ్లు కోల్పోయిన శామ్యూల్ క్రిస్టియన్ లైన్ వ్యక్తికి వైద్య నిమిత్తమై ఆర్థిక సహాయమును వారి సతీమణికి 7వేల రూపాయలు అందజేయడం జరిగింది. మానవతా చైర్మన్ డి,వి కొండారెడ్డి సెక్రెటరీ గంగిరెడ్డి , కోశాధికారి శ్రీ హరి చంద్రారెడ్డి సంస్థ చేపట్టిన కార్యక్రమాలను చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించడం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన సభ్యులకు డి సదాశివ రెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్పాహారము ఏర్పాటు చేశారు. చంద్రశేఖర్ రెడ్డి సభ్యులకు ,.సహాయ సహకారాలు అందించిన వ్యక్తులకు ధన్యవాదములు తెలియజేశారు. జాతీయ జాతీయగీతంతో సమావేశం ముగించడమైనది.

## కుటుంబమంతా తనువుచాలించడం బాధాకరం

### -రైతన్నను ఆదుకునే వారే లేరా

### -పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** సింహాద్రిపురం మండలం దిద్దెకుంట గ్రామంలో ఓ రైతు కుటుంబం అంతా ఒకేసారి తను చాలించడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దిద్దెకుంట గ్రామంలో నాగేంద్ర అను రైతు అప్పుల బాధ తాళలేక కుటుంబ సభ్యులందరు ఆత్మహత్యకు పాల్పడడం బాధిస్తోందన్నారు. కలసిరాని కాలంలో వ్యవసాయం కోసం అప్పులు చేసి అప్పులు తీర్చే మార్గం లేక కుటుంబమంతా బలవన్మరణానికి పాల్పడటం హృదయ విధారకరమన్నారు. బ్యాంకర్లు విజయమల్యా లాంటివారికి కోట్లు కోట్లు అప్పులు ఇస్తారు. ప్రజలకు అన్నం పెట్టే రైతన్నకు పొలం దున్నుకునేందుకు అప్పు అడిగితే నీవు ఎలా అప్పు కడతావని అడుగుతారే తప్ప బ్యాంకులు అప్పులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.అలాగే నాగేంద్ర లాంటి రైతులు మరెవ్వరు కూడా క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన మనవి

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలకు పిలవాలి

### లేనిపక్షంలో కలెక్టరేట్లను ముట్టడిస్తాం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను చర్చలు పిలవాలని, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్లను ముట్టడిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 20రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 20 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని కనీసం చర్చలకు పిలవకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగులను రెండు రోజుల్లో చర్చలకు పిలవకపోతే బిజెపి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, సత్రం రమేష్, బేతు రవి, గడ్డం స్వామిరెడ్డి, కిషోర్, వంశీ, మనీష్ లు పాల్గొన్నారు.

## చిలమత్తురు మండలంలో గంజాయి పట్టివేత



చిలమత్తూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** చిలమత్తురు మండల సమీపంలో 44 వ జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం తఖని చేయగా గంజాయి పట్టిబడింది.దాదాపు 410 గ్రాముల గంజాయి,8.9 గ్రాముల గసగసాలు స్వాదీనం చేసుకొనట్టు ఎక్సైజ్ శాఖ పోలీసులు ..ఈ మేరకు వివరాలు వెల్లడించారు.. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించి ఈ ఘటనలో ముగ్గరిని అరెస్టు చేసినట్టు తెలిపారు

## డిజేఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి




మందమర్రి, **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేస్తూ రాష్ట్రంలో అతిపెద్ద పాత్రికేయ సంఘమైన డెమొక్రటి జర్నలిస్టు ఫెడరేషన్ (డిజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహాసభకు రాష్ట్రంలోని పాత్రికేయులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని డిజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మోకానపల్లి బద్రి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో మండల డిజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ, జనవరి 10న కరీంనగర్ పట్టణంలో నిర్వహించు తెలంగాణ రాష్ట్ర డిజేఎఫ్ మహాసభకు ప్రతి డిజేఎఫ్ సభ్యుడు, సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, సభ్యులతో పాటు, ప్రతి పాత్రికేయుడు అధిక సంఖ్యలో హాజరై, మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజా సేవ కోసం పోరాడే విలేకరులు తమ హక్కుల కోసం పోరాడే సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ మండల అధ్యక్షుడు బత్తుల సతీష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల గౌతమ్ చారి, సభ్యులు శివరామకృష్ణ, కాగితపు శ్రీనివాస్, మాదంశెట్టి సురేష్ కుమార్, కాసర్ల కిరణ్ లు పాల్గొన్నారు.



# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

## నివాళులర్పించిన టిడిపి నాయకులు

తనకల్లు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** తనకల్లు మండలం కోటూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు లిగోలి సుబ్బయ్యనిన్న రాత్రి 11.00 గంటలకు అనారోగ్యం తో చనిపోవడం జరిగింది.వీరి ఆత్మకు శాంతి కలగాలని .అని టీడీపీ నాయకులు కోరుకుంటున్నముఅని తెలిపారుఈ కార్యక్రమం లో మండలటీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు

## పరకాలలో అయ్యప్పస్వామి పడి పూజలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ .



పరకాల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పరకాల పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములతో నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొనగా ఎమ్మెల్యేకు అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరిపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉండాలని వేడుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలతో కలిసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కాంగ్రెస్ నేతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల (కదిలించే వార్త) డిసెంబర్ 29 : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పరకాల మాజీ శాసన సభ్యుదు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని తమ నివాసంలో ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏం.అర్.పి.ఎస్ సన్నాహక సమావేశం



పరకాల (కదిలించే వార్త) డిసెంబర్ 29 : హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు ఈర్ల సాగర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి ఏకు శంకర్ మాదిగ హాజరయ్యారు. హనుమకొండ జిల్లా మాదిగ డప్పు కళాకారుల జిల్లా కన్వీనర్ గా కోగిల రవి మాదిగ, కో కన్వీనర్ గా కొయ్యడ విష్ణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కూటమి ప్రభుత్వం లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి సవితమ్మ



,పెనుగొండ(కదిలించే వార్త) డిసెంబర్ 29 : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం కేంద్రం నుండి ఊటుకురు వెళ్లే రహదారి లో జరుగుతున్న పార్ట్ హెూల్ పనులను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం ఫ్రైడేటి గ్రామం నందు 3.5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్ని పరిశీలించి త్వరితగతిన పూర్తీ చేయాలని కాంట్రాక్టర్ కు తెలియచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలోపరిగి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల దిగుబడిలో భూసార పరీక్షలు అత్యంత ప్రధానం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. లక్ష్మీప్రసన్న



ఉమ్మడి వరంగల్ (కదిలించే వార్త) డిసెంబర్ 29 : పంటల దిగుబడిలో భూసార పరీక్షలు అత్యంత కీలకమని ఎస్.ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్,సాయిల్ సైన్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మి ప్రసన్న అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పంటల ఉత్పాదకతను పెంపొందించే ప్రయత్నంలో భాగంగా హసనపర్తి మండలం సీతంపేట గ్రామంలో మట్టి నమూనాపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, సరైన నమూనా పద్ధతుల గురించి పాల్గొనే వారికి అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. మట్టి నమూనా పరీక్షలు ప్రతి సంవత్సరం చేసినచో మన భూ సారము, దానిలో ఉండే స్థూల, సూక్ష్మ పోషకాల శాతం ఎంత వరకు ఉన్నవి, దాన్ని బట్టి ఎరువుల వాడకంలో జాగ్రత్తలు తీసుకోవచ్చని అన్నారు. దిని వల్ల రైతు యొక్క పెట్టుబడులు తగ్గి, అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. భూసార పరీక్ష యొక్క ప్రయోజనాలు, పోషక లోపాలను గుర్తించడం, ఎరువుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భూసార పరీక్ష ఎలా సహాయ పడుతుందో రైతులకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర అవార్డు గ్రహీత తొకల ఆదిరెడ్డి తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఏ ఏ పి చైర్మన్ రవి నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మౌంటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవింద్



గుంటూరు (కదిలించే వార్త) డిసెంబర్ 29 : గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో ఎస్ ఏ ఏ పి చైర్మన్ రవి నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మౌంటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవింద్ ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి క్రీడాకారులకు కొన్ని సంవత్సరాలగా స్పోర్ట్స్ అఫ్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంతవరకు పోస్టులు ఉన్నప్పటికీ బర్తీ చేయకుండా ఉన్న కోచులతోనే సర్దుబాటు చేసుకుంటూ ఉన్నారు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎన్ ఐ ఎస్ చేసినటువంటి వారికి కోచ్ పోస్టులు విడుదల చేయాలని ఒలంపిక్స్ లో ఆంధ్రప్రదేశ్ లో 29 గేమ్లున్నాయి ప్రతి గేములోనూ ఎనైజ్ చేసిన వారు ఉన్నారు కాబట్టి తొందరలో పోస్టులు వదిలి చేయడానికి కాపాడాలని మనవి ఆంధ్రప్రదేశ్లో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని అదేవిధంగా జూడో క్రీడాకారులకు అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## బీటీ రోడ్ రహదారిని పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



పెనుగొండ (కదిలించే వార్త) డిసెంబర్ 29 : సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫ్రైడేటి రోడ్ నుండి ముదిరెడ్డి పల్లి గ్రామం వరకు ఒక కోటి రూపాయల నిధులతో త్వరలో నిర్మించబోయే బీటీ రోడ్ రహదారిని పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక డ్రైవ్ తో సహకార సంఘాల సభ్యుల ఈకేవైసీని చేపట్టాలి

- శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)



అనంతపురం, (కదిలించే వార్త) డిసెంబర్ 29 : ప్రాథమిక సహకార సంఘాల సభ్యుల ఈకేవైసీని ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేపట్టాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకమైన పిఏసిఎస్ యొక్క కంప్యూటరైజేషన్ లో భాగంగా రికార్డులలో ఈకేవైసీ వివరాలను నవీకరించడానికి మిషన్ మోడ్ లో డ్రైవ్ చేపట్టడం జరుగుతోందన్నారు. కంప్యూటరైజేషన్ లో భాగంగా సహకార సంఘాల సభ్యులందరూ ఈకేవైసీని చేయించుకునేలా చూడాల్సిందిగా సహకార సంఘముల కమిషనర్ నుండి ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల సభ్యులందరూ సంబంధిత సచివాలయాల్లో వారి యొక్క ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలకు సంఘ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో సభ్యులంతా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, సహకార సంఘాల సభ్యుల ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంపై దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, పర్యవేక్షించాలని జిల్లా కోపరేటివ్ అధికారి అరుణ కుమారిని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములలో గ్రామ సచివాలయం సిబ్బంది సంఘ సభ్యులు యొక్క ఈకేవైసీ సేకరించడం జరుగుతుందని, సభ్యులు గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బందికి అవసరమైన ఓటిపి మరియు వేలిముద్రలు వేసి ఈకేవైసీ పూర్తి చేసేందుకు సహకరించాలని సూచించారు. సభ్యులు ఈకేవైసీ లేకుండా ఎటువంటి లావాదేవీలు చేయలేరని మరియు జనవరి 1వ తేదీ తర్వాత రుణాలతో సహా అన్ని పిఏసిఎస్ సేవలు ఆన్‌లైన్‌లో ఉంటాయని, ఈ విషయాన్ని గమనించి సభ్యులంతా ఈకేవైసీ చేయించుకునేందుకు ముందుకు రావాలన్నారు.

# వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం

సాగులో యాంత్రీకరణ ఇందులో భాగమే

అందుకే ప్రభుత్వం ఆదిశగా రైతులను ప్రోత్సహిస్తోంది

పంట కోత యంత్రాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

సబ్సిడీ పై పంట కోత యంత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత





రాప్తాడు(కదిలించే వార్త) డిసెంబర్ 29 : వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం అని.. సాగులో యాంత్రీకరణ కూడా ఇందులో భాగమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రైతులకు సబ్సిడీపై పంట కోత యంత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన కురుబ మల్లే వసికేరప్ప, చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థ రెడ్డి, ప్యాదిండి గ్రామానికి చెందిన చంద్రాచర్ల నరసింహులుకి సబ్సిడీపై యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఒక్కో యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. యంత్రాలు అందుకున్న రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఇలాంటి యంత్రాలు వస్తాయని ఆశించామని.. కానీ ఎక్కడా ఆ ఊసే లేదన్నారు. ఈ రోజు ఎమ్మెల్యే సునీత సహకారంతో యంత్రాలు అందాయని రైతులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిపోయి వ్యవసాయం భారమైందన్నారు. ఇందులో ముఖ్యంగా కూలీల ఖర్చు ఎక్కువగా ఉందని.. పైగా కూలీల కొరత కూడా ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడుతాయన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసే విధంగా సాంకేతికత తీసుకురావాలని మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని.. అందులో భాగంగానే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరికొంత మంది రైతులకు ఇలాంటి యంత్రాలు ఇతర అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించండి

నసనకోట ఎంజేపి పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయండి

ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీకి ఎమ్మెల్యే పరిటల సునీత విజ్ఞప్తి

వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలసిన ఎంజేపీ సెక్రటరీ కృష్ణమోహన్



రాప్తాడు (కదిలించే వార్త) డిసెంబర్ 29 : రాప్తాడు నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ప్రతి తరగతికి అదనపు సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ జిల్లా పర్యటనలో భాగంగా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పేరూరు, నసనకోట ఎంజేపి బాల బాలికల పాఠశాలల పరిశీలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. రామగిరి ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. వీరి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఎక్కువగా పేరూరు, నసనకోట ఎంజేపి గురుకుల పాఠశాలల మీద ఆధారపడ్డారన్నారు. ఈ నేపథ్యంలో తగినన్ని సీట్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి అదనపు సీట్లు, తరగతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నసనకోట ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాల 10వ తరగతి వరకే ఉందన్నారు. 10 తర్వాత చాలా మంది బాలికల్ని దూర ప్రాంతాలకు పంపించలేక చదువు ఆపేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత మంత్రికి వినతిపత్రం ఇవ్వగా ఆ ఫైల్ అదనపు సమాచారం కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్నట్టు తెలుపుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందజేసి వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కళాశాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మరోవైపు పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని వాటికోసం పూర్తి స్థాయిలో నిధులు వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలకు ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# అందరూ సమిష్టిగా, సమర్థవంతంగా పనిచేసి కానిస్టేబుల్ ఈవెంట్ ను విజయవంతం చేద్దాం.

-అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వానికి, పోలీసుశాఖకు మంచి పేరు తెద్దాం

-ఈనెల 30 నుంచి జనవరి 17 వరకు నిర్వహించే పోలీస్ ఫిజికల్ ఈవెంట్స్ కు నీలం సంజీవరెడ్డి మైదానంలో ఈరోజు చేపట్టిన ట్రైల్ రన్ సక్సెస్

-హాజరు కానున్న పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది

-అభ్యర్థులు అడ్మిట్ కార్డులో నిర్దేశించిన తేదీ, సమయాల్లో ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలి

-జిల్లా ఎస్పీ, పి.జగదీష్.










అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 29 : అందరూ సమిష్టిగా, సమర్థవంతంగా పనిచేసి కానిస్టేబుల్ ఈవెంట్ ను విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్, పిలుపునిచ్చారు. కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వానికి, పోలీసుశాఖకు మంచి పేరు తెద్దామన్నారు. ఈనెల 30 నుంచి జనవరి 17 వ తేదీ వరకు నిర్వహించే పోలీస్ ఫిజికల్ ఈవెంట్స్ కు నీలం సంజీవరెడ్డి మైదానంలో ఈరోజు ట్రైల్ రన్ నిర్వహించారు. ఈవెంట్స్ లో పాల్గొనేందుకు వచ్చిన అభ్యర్థులు నీలం సంజీవరెడ్డి మైదానంలోకి ప్రవేశించే ద్వారం మొదలుకొని, ధ్రువపత్రాల పరిశీలన, ధ్రువపత్రాల కంప్యూటరీకరణ, దేహదారుఢ్య పరీక్షలు ముగించుకొని వెళ్లే ద్వారం వరకు చేపట్టవలసిన ప్రక్రియకు సంబంధించి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులు మరియు ప్రతి ఒక్క ఈవెంట్ ట్రైల్ రన్ ను జిల్లా ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బందికి వారికి... విధి విధానాలపై పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు అభ్యర్థులకు కేటాయించిన తేదీల్లో హాజరయ్యేలా సమయపాలన పాటిస్తూ తమతోపాటు అడ్మిట్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల తీసుకోని రావాలన్నారు. దేహ దారుఢ్య పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, 1600 మీటర్ల పరుగు,100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ ఈవెంట్స్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్), జిల్లాలోని డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ "శ్రీమతి రావిళ్ళ లక్ష్మి నాగరాజు"కు జన్మదిన శుభాకాంక్షలు



చిలమత్తురు (కదిలించే వార్త) డిసెంబర్ 29 : హిందూపురం నియోజకవర్గంలో నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అందరి అభిమానాన్ని చాటుకున్నా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్"శ్రీమతి రావిళ్ల లక్ష్మి నాగరాజు" కు (టీ.యన్ టీ.యు.సి) అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రే టరీ.. "జి.రాజు "ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు...

## ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ.

-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్.



అనంతపురం,(కదిలించే వార్త) డిసెంబర్ 29 : ఈనెల 30వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి అర్బన్ ఎస్సై మృతదేహానికి అంత్యక్రియలు.

-ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ,ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు.



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 29 : అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి అర్బన్ ఎస్సై నాగవీరయ్య మృతదేహానికి ఈరోజు తాడిపత్రి శివాలయం సమీపంలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. 1985 సంవత్సరంలో పోలీసుశాఖలో చేరిన నాగవీరయ్య కానిస్టేబుల్ నుండీ ఏఎస్సై వరకూ కర్నూలు జిల్లాలో పని చేశాడు. ఎస్సైగా పదోన్నతి పొందాక అనంతపురం జిల్లాలోని యాడికి, తాడిపత్రిలలో పనిచేస్తున్నాడు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న చనిపోయాడు. ఈ మృతదేహాన్ని తాడిపత్రికి తరలించి అక్కడి శ్మశానవాటికలో ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ నాగవీరయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నాగవీరయ్యకు భార్య సరోజ, ఇద్దరు కొడుకులున్నారు. అంత్యక్రియలు కార్యక్రమంలో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణిబాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, శివారెడ్డి, ఆనంద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సూర్యకుమార్, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, తాడిపత్రి అర్బన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల అవగాహనకు ఉపయోగపడే క్యాలెండర్లను ఆవిష్కరించిన, జిల్లా ఎస్పీ.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** సైబర్ నేరాల అవగాహనకు ఉపయోగపడే నూతన క్యాలెండర్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన, సైబర్ స్మార్ట్ సిటిజన్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్, ఏపికె ఫైల్, డిజిటల్ అరెస్ట్ , తదితర సైబర్ మోసాల గురించి అవగాహన చేస్తూ నూతన క్యాలెండర్ లో రూపొందించారు. ప్రజలకు ఈ క్యాలండర్ లోని అంశాలు బాగా ఉపయోగపడుతాయని ఎస్పీ పేర్కొన్నారు.

## కనకదాసు విగ్రహాన్నీ ఆవిష్కరించిన మంత్రి సవిత.







పెనుగొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం హొన్నంపల్లి గ్రామనికి కురుబ కులస్తులు మేరకు తనతండ్రి కీర్తి శేషులు మాజీ మంత్రి యస్ రామచంద్ర రెడ్డి, జ్ఞావకాంం విగ్రహాన్ని విరాళంగా అందచేసిన మంత్రి సవిత. ఈ సందర్భంగా నేడు శ్రీ భక్త కనకదాసు విగ్రహాన్నీ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ , ముఖ్య అతిథిగా హాజరైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు,పార్థసారథి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

పెనుగొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం మోద పంచాయతీ గోరవణహల్లి





గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మోదా పంచాయతీ పుట్టగూర్లపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి వర్యులు సవిత స్థానిక నాయకులు ...ఎం

## ఏకోపద్యాయ పాఠశాల ఆచార్య మాతాజీల మాస వర్గ కార్యక్రమం



చిలమత్తూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** చిలమత్తూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో మాసవర్గ లో హిందూధర్మ గొప్పతనము పిల్లల వద్దకే బడి అనే నినాదంతో పిల్లలకు సంస్కారం చదువు నేర్పించాలని సంస్థ యొక్క ఉద్దేశం హిందూమతం సంప్రదాయాలను ఏవిదంగా పిల్లలకు తెలియచేయాలి మన హిందూ దేవాలయాలనుఅభివృద్ధి దిశగా మలుచుకోవాలని ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం సంచ్ సమితి వెంకటస్వామి చేతుల మీదుగా ఆచార్య మార్గదర్శి, ఆచార్య డైరీ, రిజిస్టర్లు, పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ సంస్థ శ్రీ సత్యసాయి అంచల్ అభియాన్ ప్రసాద్ అంచల్ సాదక్ సబ్బారాయప్ప,హిందూపూర్ సంచ్ ప్రముక్ వేణుగోపాల్, మండల సమితి శివప్ప, వెంకటస్వామి, ఆర్ డి టి నరసింహమూర్తి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ మహేష్ పత్రిక ప్రగటన



చిలమత్తూర్ **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** హిందూపురంలోని ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు డిఎస్పి మహేష్ నూతన వేడుకలను సక్రమంగా,అతి జాగ్రత్తతో రాత్రి10 గంటల లోపే షాపులను మూసేసి, ద్విచక్ర వాహనాలలో ముగ్గురు వాహనాలలో తిరగకూడదంటూ వివిధ సర్కిల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేయడం, డీజేలు వంటి వాటిని ఖండించి పోలీసులు తగు చర్యలు చట్టబద్ధంగా తీసుకోవడం జరుగుతుంది.అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆహ్లాదంగా రాబోవు నూతన సంవత్సరాన్ని శుభాకాంక్షలతో మా పోలీస్ సిబ్బంది అంటూ తెలిపారు.



## సుబ్రహ్మణ్యేశ్వరుడికి పంచామృత అభిషేకాలు

ఆత్మకూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** ఆదివారం సందర్భంగా ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణసేవ నిర్వహించారు. ఆకుపూజ ,అర్చన అనంతరం మహానైవేద్యం సమర్పించి మహామంగళహారతి ఇచ్చారు. యాగమంటపంలో కుజదోష కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకం మరియు హోమము నందు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** మండల పరిధిలోని పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన చెంద్రెడ్డి నరసింహులుకు రు. 50 వేల సిఎంఆర్ ఎఫ్ చెక్కును అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ అందజేశారు. హిందూపురం పార్లమెంట్ అధికారప్రతినిధి దగ్గరుండి ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కు పంపిణీ చేయించారు.

## నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన టిడిపి శ్రేణులు



వేముల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోనీ వేల్పుల గ్రామంలో పూజారి ప్రభాకర్ ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, పేర్ల శేషా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుబ్రహ్మయ్యలు రిబ్బన్ కటింగ్ చేసి మోటార్లను ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకుడు రాగిపిండి సుధాకర్ రెడ్డి, రాగి పిండి హనుమంత్ రెడ్డి,పిండి శివ కేశవ రెడ్డి, లక్కీరెడ్డి అమర్ నాద్ రెడ్డి, లక్కిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డి వీరారెడ్డి,లక్కీరెడ్డి జయరామి రెడ్డి, వేల్పుల చెరువు చైర్మన్ రాగిపిండి శ్రీనివాసులు రెడ్డిలు అలాగే గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# బీపీసీఎల్‌తో కలిసి భారీ రిఫైనరీకి రెడీ!

రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ – పెట్రో కాంప్లెక్స్

జాయింట్ వెంచర్ కింద నెలకొల్పేందుకు సుముఖత

గ్రీన్‌ఫీల్డ్ విధానాలపై 'సౌదీ అరాంకో' ఆసక్తి

ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ ఇది

మహారాష్ట్ర, యూపీలను కాదని ఏపీ వైపు మొగ్గు

ప్రాజెక్టు కోసం పలుదఫాలు ఢిల్లీకి బాబు

బీపీసీఎల్, కేంద్ర పెద్దలతో విస్తృత చర్చలు

ఎట్టకేలకు రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

మోదీ సౌదీ పర్యటనలో ప్రస్తావించే వీలు

త్వరలో దావోస్‌లో సౌదీ బృందంతో బాబు భేటీ!




ఆంధ్రప్రదేశ్‌లోకి చమురు రంగం నుంచి భారీ పెట్టుబడులు తరలి రానున్నాయి. దాదాపు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చేందుకు ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ 'సౌదీ అరాంకో' ఆసక్తితో ఉంది. భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో (బీపీసీఎల్) కలిసి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రో కాంప్లెక్స్ నిర్మాణానికి మొగ్గు చూపుతోంది. నిజానికి ఈ మెగా ఆఫర్‌ను అందుకోవడానికి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రయత్నించినా.. చివరకు ఏపీ దానిని దక్కించుకోవడం విశేషం. నిజానికి, ఆ రెండు రాష్ట్రాల్లో యూపీ బీజేపీ పాలిత రాష్ట్రం. అయినా.. కేంద్ర చమురు సంస్థ బీపీసీఎల్ ఏపీ వైపే మొగ్గింది. రామాయపట్నంలో 10 లేదా 12 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో 'సౌదీ అరాంకో'తో జాయింట్ వెంచర్ కింద నిర్మించేందుకు సిద్ధమైంది. 'ఇది నిజంగా అద్భుతమే'నని వ్యాఖ్యలు పారిశ్రామిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. అయితే, ఈ అద్భుతాన్ని సాకారం చేయడంలో కొన్ని అంశాలు కీలకంగా పనిచేశాయని చెబుతున్నారు.

### గ్రీన్‌ఫీల్డ్‌పై సౌదీ మక్కువ!

రిఫైనరీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా రామాయపట్నం, శ్రీకాకుళం జిల్లా మూలపేట, కృష్ణా జిల్లా మచిలీపట్నం.. ఇలా మూడూ గ్రీన్ ఫీల్డ్ రేవు కేంద్రాలే. చంద్రబాబు స్వతహాగానే గ్రీన్‌ఫీల్డ్ విధానానికి గట్టి మద్దతుదారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలు భోగాపురం విమానాశ్రయంఏర్పాటు వరకు ఆయన ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. మరోవైపు.. సౌదీ అరేబియా గ్రీన్ ఫీల్డ్ విధానానికి పెద్దపీట వేస్తోంది. 'సౌదీ అరాంకో' ప్రతినిధులతో భారత అధికారులు జరిపిన చర్చల్లో ఈ అంశం ప్రముఖంగా పరిశీలనకు వచ్చినట్టు సమాచారం. ఇదే అంశం ఏపీకి బాగా కలిసి వచ్చిందని చెబుతున్నారు.

### మెప్పించిన బాబు హుందాతనం

బీపీసీఎల్‌తో జరిపిన పలు సంప్రదింపుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సీఎం చంద్రబాబు రిఫైనరీ కోసం సూచించారు. బందరు అయితే బాగుంటుంది అని ఆయన ప్రతిపాదించారు. కానీ, అక్కడే కావాలి.. అని స్థలం విషయంలో పట్టుబట్టలేదు. వచ్చేది ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు. అది ఏపీకి రావడమే ముఖ్యం అన్నట్టు చంద్రబాబు వ్యవహరించారు. ఆయన ప్రదర్శించిన హుందాతనం కేంద్ర మంత్రులు, ఆయా మంత్రిత్వ శాఖలను బాగా ఆకట్టుకున్నదని చెబుతున్నారు. కాగా, దావోస్‌లో త్వరలో జరిగే పెట్టుబడుల సదస్సులో చంద్రబాబు.. సౌదీ అరేబియా. ఇతర గల్ఫ్ నేతలతో ఈ దిశగా సమావేశం కానున్నారని తెలుస్తోంది.

### కలిసొచ్చిన కేంద్రం సహకారం..

మహారాష్ట్రలోని రత్నగిరిని గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటుకు తొలుత పరిశీలించారు. మరాఠా నాయకుల మధ్య గొడవల కారణంగా బీపీసీఎల్ వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్) పేరు తెరపైకి వచ్చింది. బీజేపీ పాలిత రాష్ట్రం కావడంతో దాదాపు అక్కడే రిఫైనరీ ఏర్పాటవుతుందని అంతా భావించారు. కారణం తెలియదుగానీ, కేంద్ర ప్రభుత్వమే అక్కడ నెలకొల్పేందుకు ఇష్టపడలేదు. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు పలు సార్లు ఢిల్లీలో పర్యటించారు. ఈ క్రమంలో రిఫైనరీ గురించి భారతీయ అధికారులు అటు 'సౌదీ అరాంకో'తోను, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుతోను పలుదఫాలు చర్చలు జరిపారు. మోదీ కేబినెట్‌లో కీలక మంత్రులు పీయూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరీ, ఎస్ జైశంకర్‌లు ఏపీకి ఈ ప్రాజెక్టు ఇవ్వడానికి పూర్తి సానుకూలత వ్యక్తం చేసినట్టు సమాచారం. పీయూశ్ గోయల్ ఇప్పటికే పలుసార్లు సౌదీ అరేబియాకు వెళ్లి అధికారులతో చర్చలు జరిపారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ కూడ సౌదీ నాయకత్వంతో సమావేశం కానున్నారని, అందులో దీనికి సంబంధించి ఒక ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

### ఇది రెండో రిఫైనరీ!

రాష్ట్రంలో తొలి రిఫైనరీ విశాఖపట్నంలో ఏర్పాటైంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అమెరికాకు చెందిన సంస్థ దీనిని ఏర్పాటుచేసింది. జాతీయీకరణలో భాగంగా ఈ రిఫైనరీ హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కార్పొరేషన్ యాజమాన్యం కిందకు వెళ్లింది. రామాయపట్నంలో ఇప్పుడు ఏర్పాటు చేసేది రెండో రిఫైనరీ అవుతుంది. బీపీసీఎల్ భారతదేశంలో ఇప్పటికే మూడు రిఫైనరీలను నిర్వహిస్తోంది. రామాయపట్నంలో తలపెట్టింది ఈ వరుసలో నాలుగోది కానుంది.

### అందుకే.. ఆంధ్రా!

ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత భారత్‌కు రష్యా చమురు ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. యుద్ధం కారణంగా భరించాల్సి వస్తున్న ఆర్థిక నష్టాలనుంచి, అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న ఆంక్షల నుంచి బయటపడేందుకు భారీ రాయితీలతో మనకు చమురు ఉత్పత్తులను రష్యా ఎగుమతి చేస్తోంది. సౌదీ అరేబియాను దాటుకుని మరీ మన చమురు మార్కెట్‌లోకి రష్యా దూసుకొచ్చింది. దీంతో అనివార్యంగా భారత్‌పై సౌదీ అరేబియా ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశం గుండా ఆగ్నేయాసియా దేశాలకు చమురు సరఫరా చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను సిద్ధం చేసుకొంటోంది. ఈ క్రమంలో బంగాళాఖాత తీరంలోని ఆంధ్రా తీరం అనువైన ప్రాంతంగా కనిపించింది. అందువల్లే..

## అభివృద్ధి పనులపై చర్చించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



పెనుగొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండల టీడీపీ నాయకులతో సమావేశమై మండలంలో అభివృద్ధి పనులపై చర్చించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ

## పల్లె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** అనంతపురం పీవీకేకే విద్యాసంస్థల సమీపంలో మాజీమంత్రి వర్యులు పల్లె రఘునాథ రెడ్డి, పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం గత రెండు రోజుల క్రితం జరగగా ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ , శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి తదితరులతో





కలసి వెళ్లి పల్లె నివాసాన్ని సందర్శించి, పల్లె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ.

# రోడ్డు పనుల నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలి.

-కాంట్రాక్టర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన.

-రాంనగర్ 80ఫీట్ మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులు పరిశీలన

-టీడీపీ అధికారంలోకి వచ్చాకనే రోడ్లకు మోక్షం వస్తోందన్న ఎమ్మెల్యే



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** రోడ్డు పనుల నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని కాంట్రాక్టర్లకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరంలోని రాంనగర్ 80ఫీట్ మార్గంలో శ్రీనగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఆయన రోడ్డు వెంబడి మొత్తం పనులు పరిశీలించారు. నాణ్యత విషయం గురించి తెలుసుకున్నారు. అనంతరం కాంట్రాక్టర్లతో మాట్లాడి.. పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వైసీపీ హయాంలో నగరంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉండేవని.. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. నగరంలో రోడ్లన్నీ మరమ్మతులు చేస్తామని.. నూతన రోడ్లు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుయువత నాయకుడు నెట్టెమ్ బాలకృష్ణ, టీడీపి డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీ ప్రసాద్, పంచాయితీరాజ్ ఛాంబర్ నాయకుడు, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, టిడిపి నాయకులు గౌనుగుంట్ల అమర్, చేరుకుతోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి పలు కుటుంబాలు చేరికలు



వేముల **(కదిలించే వార్త) డిసెంబర్ 29 :** వేముల మండల పరిశీలకులు మారెడ్డి జోగిరెడ్డి పార్టీ జెండా కప్పి ఆహ్వానం వేముల

మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని వేల్పుల పంచాయతీలోని బెస్తవారిపల్లి గ్రామంలో టిడిపి నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 27 కుటుంబాలు(సంపతి అశోక్ కుమార్,పట్టపాటి ఆంజనేయ,వల్లూరు గంగాధర,పీట్ల రామాంజనేయులు,అద్దాల మరి గంగరాజు,సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి,సిద్ధం రెడ్డి ఆనంద్ రెడ్డి,సిద్ధం రెడ్డి గంగిరెడ్డి,కంచర్ల నాగేశ్వరమ్మ,చిలకల అమీర్ భాష,పందిపోటు వీరాంజనేయులు,పందిపోటు వెంకటేష్,వల్లెపు అంకమ్మ,మేకల రామచంద్ర,గాండ్లపెంట దస్తగిరి,అలిదినే నారాయణ,ఆలిదినే లక్ష్మీనారాయణ,వల్లూరు ప్రీతి,సిద్ధం రెడ్డి పవన్ కుమార్ రెడ్డి, బాల కళ్యాణి,చామలూరు గంగాదేవి, గాండ్ల పెంట పిరాంబి, బెల్లంకొండ హుస్సేనమ్మ, బాడెళ్ళ మనోజ్, సిద్ధం రెడ్డి నీరజ, మూలి మల్లికార్జునెడ్డి, షేక్ మౌలాలి, బూచుపల్లి ప్రతాపరెడ్డి)టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి,తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, పేర్ల శేషా రెడ్డి లు టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలు చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గడిచిన ఆరు నెలల్లోనే రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల చంద్రబాబు నాయుడు చూపుతున్న చొరవను చూసి నేడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు.

వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అందరూ అంబేడ్కర్ ఆరాధకులే!

డిసెంబరు 17న రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, "అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్!' అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని అన్నిసార్లు పలికితే, ఏడు జన్మలవరకూ ('సాత్ జనమ్ తక్') వాళ్ళకు స్వర్గం దొరుకుతుంది" అన్నాడు! దానికి నిరసనగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, "అమిత్ షా, అంబేడ్కర్‌ని ('అంబేడ్కర్ ఏమన్నా దేవుడా, అన్నిసార్లు అనడానికి?' అనే అర్థంతో) అవమానించాడు కాబట్టి, ఆయన క్షమాపణ చెప్పాలి! అమిత్ షా, మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి! ప్రధానమంత్రి ఆయన్ని మంత్రిగా తీసివెయ్యాలి!" అని ప్రదర్శనలు చేశారు. కాంగ్రెసు వారి నిరసనలకి వ్యతిరేకంగా, బీజేపీ ఎంపీలు కూడా పోటీ ప్రదర్శనలు చేశారు. ఈ రెండు పార్టీలూ, వాటి మిత్రపక్షాలూ చేసిన, చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి: "అంబేడ్కరు రాజ్యాంగశిల్పి! ఆయన్ని మీరు (బీజేపీ) అవమానించారు. అసలు మీకు రాజ్యాంగం మీద నమ్మకమే లేదు. మీ నమ్మకమంతా మనుస్మృతి మీదే! ఆ మనుస్మృతి పుస్తకాన్ని అంబేడ్కరు, 1927 డిసెంబరు 20న తగలపెట్టేశాడు. 1949 డిసెంబరులో, మీ ఆరెస్సెస్ వాళ్ళూ, హిందూమహాసభ వాళ్ళూ, అంబేడ్కరు దిష్టిబొమ్మని తగలబెట్టారు. అంబేడ్కరు రాసిన రాజ్యాంగం అంతా విదేశీయమైనదని దాన్ని ఖండించారు. మీ పదేళ్ళ పాలనలో, ఎస్సీల మీదా, ఎస్టీల మీదా 30 వేల, 4 వందల దాడులు జరిగాయి. అంబేడ్కర్ పెట్టిన రిజర్వేషన్లని క్రమంగా రద్దు చెయ్యాలని కుట్ర పన్నుతున్నారు." ఈ రకంగా సాగింది కాంగ్రెస్ వాదన! "అంబేడ్కర్‌ని కాంగ్రెస్ గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. 'భారత రత్న' లాంటి అత్యున్నత బిరుదుల్ని మీ కుటుంబ సభ్యులకే మీరే ఇచ్చుకున్నారు గానీ, మహా మేధావి అయిన అంబేడ్కరుకి ఇవ్వలేదు. 1990లో, వీపీ సింగ్ ప్రభుత్వం మా పార్టీ మద్దతుతో నడుస్తూ, ఆ గొప్ప బిరుదుని అంబేడ్కరుకి ఇచ్చింది. అప్పట్లో, కర్ణాటకలో ఐదేళ్ళపాటు జరిగిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీల మీద దాదాపు తొమ్మిదివేల దాడులు జరిగాయి. 1940లో అంబేడ్కరు, పాకిస్తాన్ గురించి రాస్తూ, 'ఇస్లాం మతం%-% మనుషుల్ని ముస్లింలుగానూ, ముస్లింలు కాని వారుగానూ విభజిస్తుంది' అని విమర్శించాడు. మీరేమో, ఓట్లకోసం మమ్మల్ని మతతత్వవాదులుగా విమర్శిస్తూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను బుజ్జగిస్తున్నారు. 1939లో అంబేడ్కరు, ఆరెస్సెస్ ఆఫీసుని సందర్శించి, వారి శాఖల్లో, కుల వివక్షలేదని గమనించి ప్రశంసించాడు." ఇది బీజేపీ వాదం! ఈ రకంగా, రెండు ప్రధాన పార్టీల కూటములూ పరస్పరం%-% అంబేడ్కరుని మీరు అవమానించారంటే.. కాదు మీరు అవమానించారని, ఒకరినొకరు పరుషపదాలతో వాదులాడుకున్నారు. ఇంగ్లీషూ, హిందీ టీవీల డిబేట్లలో, రెండు కూటముల మేధావి సమర్థకులు కూడా గొంతులు చించుకుని, 'అంబేడ్కర్ ఆశయాలను ఆచరించేది మేమంటే, మేము' అని పోటీలు పడి చెప్పుకున్నారు. కానీ, కొన్ని వాదనలకు ఇరు పక్షాలూ జవాబులు చెప్పలేకపోతున్నాయి. అయినా, కొన్నిటికి చరిత్రనించీ ఆధారాలను చూపుతున్నారు. ఉదాహరణకి, 1949 సెప్టెంబరు 7న, తనని కలిసిన ఆనాటి ఆరెస్సెస్ అగ్రనాయకుడైన గురు గోల్వాల్కర్‌తో అంబేడ్కరు ఏమన్నాడో కాంగ్రెస్ సమర్థకులు ఆ మాటల్ని కోట్ చేశారు. "ఆరెస్సెస్ ఒక విషవృక్షం లాంటిది. అది పీష్వాల పాలనని కలగంటున్నది! నేను దానితో ఉండడం సాధ్యం కాదు" అని అంబేడ్కరు అన్నాడని పాత పుస్తకాల నుంచీ, బీజేపీ వ్యతిరేకులు రుజువు చూపుతున్నారు! కొందరు కొన్నిటికి ఏ ఆధారాలూ చూపకుండా మాట్లాడుతున్నారు. ఆరెస్సెస్‌లో, కుల వివక్ష లేదని అంబేడ్కర్ మెచ్చుకున్నాడనే దానికి, బీజేపీ సమర్థకులు తారీకులూ దస్తావేజులూ చూపలేదు! రెండు పార్టీలూ చేసిన వాదనలలోనూ, కొన్నిటిని చెప్పి, కొన్నిటిని మరుగుపరిచీ చేసిన వాదనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకి, 'పాకిస్తాన్ లేదా దేశ విభజన' అనే పుస్తకంలో (సంపుటి%-%8, పేజీ%-%358), అంబేడ్కరు ఇస్లాం గురించి చేసిన విమర్శ గురించి మాత్రమే మాట్లాడి, అదే పుస్తకంలో అంబేడ్కరు హిందూమతం గురించి విమర్శ చేసినా, దాని గురించి బీజేపీ వారు మాట్లాడడం లేదట! ఇది, కాంగ్రెస్ వారి విమర్శ. "హిందువులు ఏమన్నా చెప్పనీ, హిందూ మతం అనేది స్వేచ్ఛా, సమానత్వమూ, సోదరభావమూ అనే వాటికి వ్యతిరేకమైనదే. ఆ రకంగా, అది ప్రజాస్వామ్యంతో పొసగదు (ఇన్ కంపాటిబుల్)" ఈ మాటలు అంబేడ్కరు అన్నాడని బీజేపీ వ్యతిరేకులు చూపే రుజువులు.

# డ్రైవర్ల నిర్లక్ష్యంతో పోతున్న ప్రాణాలు




కోదాడరూరల్: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లాలో చివరగా ఉన్న కోదాడ మండలంలో పలు చౌరస్తాలు, మలుపులు ప్రమాదాలకు అలవాలంగా నిలుస్తున్నాయి. రామాపురం క్రాస్‌రోడ్డు నుంచి కొమరబండ వరకు 15 కిలోమీటర్ల పరిధిలోని ఈ హైవేపై నవంబరు 20 నుంచి నెల వ్యవధిలో 13 ప్రమాదాలు జరగ్గా అందులో నలుగురు మృతి చెందారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎక్కువగా ప్రమాదాలు కొమరబండ-దుర్గాపురం రోడ్డు జంక్షన వద్ద జరుగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి కోదాడకు వచ్చేందుకు అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి సమయాల్లో జరుగుతున్నాయి. కొమరబండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లాలంటే జాతీయరహదారిని దాటిల్సిన పరిస్థితి. విజయవాడ వైపు నుంచి కోదాడ పట్టణంలోకి రావాలంటే జాతీయ రహదారిని దాటాలి. ఈ క్రమంలో పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల దోరకుంట వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ట్యాంకర్ పెద్దశబ్దాలతో పేలిపోయింది. దీంతో పక్కన వెళ్లే వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హైవేపై పెట్రోలింగ్ వాహనాలు మచ్చుకు కూడా కనిపించడం లేదని వాహనదారులు తెలిపారు. ఇదిలాఉండగా కొమరబండ, కట్టకొమ్మగూడెం బైపాస్, దుర్గాపురం, రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ఇటీవల ప్రారంభమయ్యాయి.

చౌటుప్పల్ రూరల్ : హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై ప్రధాన మండలాల్లో యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ఒకటి. ఈ మండల పరిధిలోని తుప్రానపేట నుంచి గుండ్లబావి వరకు 27కిలోమీటర్ల మేర హైవే విస్తరించి ఉంది. రహదారి వెంబడి ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపైనే హెూటళ్లు ఉండడం, టిఫిన, భోజనాల కోసం రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతున్నారు. లింగోజిగూడెం, చౌటుప్పల్, ఎల్లగిరి, దండుమల్కాపురం ప్రాంతాల్లో వాహనాలు ఎక్కువగా రోడ్లపైన నిలుపుతున్నారు. రోడ్డు పక్కన నిలిచి ఉన్న వాహనాలను వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### కనిపించని పెట్రోలింగ్

చౌటుప్పల్ జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరో పెట్రోలింగ్ వాహనాలు జాతీయ రహదారికి తిరగడానికి కేటాయించారు. హైవేపై ఏదో ఒక చోట పెట్రోలింగ్ వాహనాలు నిలిపి తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. రోడ్ల వెంట నిలిపిన డ్రైవర్లను చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### హైవే నిర్వహణ అస్తవ్యస్తం

కేతేపల్లి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి నిర్వహణ ఆరు నెలల నుంచి అస్తవ్యస్తంగా మారింది. 2011-12లో ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చేసిన జీఎమ్మార్ సంస్థ గత ఆరు నెలల క్రితం వరకూ ఈ రహదారిపై టోల్ వసూలు, రహదారి నిర్వహణ పనులు చూసేది. ఆరు నెలల క్రితం రహదారి నిర్వహణ, టోల్ వసూలు నుంచి జీఎమ్మార్ తప్పుకోవడంతో టోల్ వసూలు, రహదారి నిర్వహణలను ఎన్‌హెచ్ఏఐ వేర్వేరు సంస్థలకు తాత్కాలిక ప్రాతిపదికన అప్పగించింది. నాటి నుంచి ఈ హైవే నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో రహదారిపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలిపి వేస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. ఏదైనా వాహనం పాడై రోడ్డుపై నిలిచిపోతే గతంలో హైవే పెట్రోలింగ్ వాహనం సదరు వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించేది. ఇతర వాహనాలు దానికి ఢీకొని ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యలు తీసుకునేది. ప్రస్తుతం అలాంటిదేమీ లేకపోవడంతో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. హైవేపై డివైడర్ల వెంట, వైవే వెంట గల గ్రామాల్లోని సర్వీసు రోడ్లపైన పేరుకపోయిన ఇసుక, మట్టిని తొలగించే వారు సైతం లేకుండాపోయారు. దీంతో హైవే, గ్రామాల్లోని సర్వీసు రోడ్లు మట్టిరోడ్లను తలపిస్తున్నాయి. హైవేపై ఎడమ వైపున ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండిపోయి బ్రైక్ వేస్తే వాహనాలు జారి పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే రహదారిపై ఇరువైపులా ప్రయాణించే వాహనాల హెడ్‌లైట్ల వెళుతూ రాత్రివేళల్లో ఎదుటి వాహనాలపై పడకుండా ఉండేందుకు హైవే మధ్యలో గల డివైడర్‌పై పెంచిన పూల మొక్కలకు నీరు పోసేవారు లేకపోవడంతో పెద్ద ఎత్తున మొక్కలు ఎండిపోతున్నాయి.

### ఎక్కడపడితే అక్కడే

కోదాడ : కోదాడ- జడ్చర్ల రాష్ట్ర రహదారిపై అతివేగంతో కూడిన డ్రైవింగ్, రహదారిపై వాహనాలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చిలుకూరు మండలంలో బాలాజీనగర్ నుంచి ముక్త్యాల కాల్వ వరకు ఎనిమిది కిలోమీటర్ల హైవే ఉంది. కొత్తగా నిర్మించిన రహదారిపై డివైడర్ లేకపోవడం, డివైడర్లు, ప్రధానజంక్షన్ల వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలో రాయినిగూడెం బ్రిడ్జి నుంచి ఎల్‌బీ నగర్ వరకు 14 కిలోమీటర్ల రహదారి ఉండగా ఈ ఏడాదిలో 23 ప్రమాదాలు జరగ్గా అందులో 11మంది చనిపోయారు. 15 మంది క్షతగాత్రులయ్యారు. ప్రధానంగా రాయినిగూడెం, అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పరిధిలో నాలుగు ప్రమాదాలు జరగ్గా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

### అమ్మో...హైదరాబాద్-వరంగల్ హైవే

భువనగిరి టౌన: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ పరిధిలోని నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారి ప్రమాదాలకు నెలవుగా మారి ంది. ఈ ఏడాదిలో 29 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 11 మంది మృతి చెందారు. 40 మంది వరకు గాయపడ్డారు. సింగన్నగూడెం చౌరస్తా, రామకృష్ణాపురం క్రాస్‌రోడ్, రేణుక ఎల్లమ్మ, స్వర్ణగిరి ఆలయాల జంక్షన, డాల్ఫిన హెూటల్ ప్రమాదాలకు కేంద్రాలుగా ఉన్నాయి. తాజాగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. రహదారి పక్కనే పలు కారణాలతో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేస్తుండడం, రాంగ్ డ్రైవింగ్ మితిమీరిన వేగం, తదితర కారణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దశలవారీగా పెట్రోలింగ్, నిర్వహిస్తున్నా ప్రమాదాలు తగ్గడం లేదు.

ఒక్క మండలంలో ఏడాదిలో 9 మంది

వేములపల్లి: నల్లగొండ జిల్లా పరిధిలో నార్కట్‌పల్లి నుంచి దామరచర్ల మండలం వరకు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 92 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రోడ్డు నిర్మాణ సమయంలో మూలమలుపుల వద్ద, రహదారికి చేరుకొనే పలు రోడ్ల వద్ద సాంకేతిక జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో వేముపల్లి మండలంలో 18 ప్రమాదాలు చోటుచేసుకోగా 9 మంది మృత్యువాతపడ్డారు.

# 2025లో జోరుగా విదేశీ పెట్టుబడులు!

**2024లో ఫారిన్ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు భారీగా వెనక్కి**

**కొత్త ఏడాదిలో మళ్లీ పుంజుకోవచ్చంటున్న మార్కెట్ విశ్లేషకులు**

గత సంవత్సరం భారత స్టాక్ మార్కెట్లో జోరుగా పెట్టుబడులు పెట్టిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ).. 2024లో తమ ఇన్వెస్ట్‌మెంట్లను భారీగా వెనక్కి తీసుకున్నారు. దాంతో ఈ ఏడాది మొత్తానికి ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,000 కోట్ల స్థాయికి పరిమితం కానున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లో అధిక వాల్యువేషన్లు, అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల సీజన్ నిరాశపర్చడం, అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గుదల కారణంగా అక్కడి బాండ్ల రేటు పెరగడం వంటి అంశాలు విదేశీ పెట్టుబడుల ఉపసంహారణకు ప్రధాన కారణమయ్యాయి. కొత్త సంవత్సరం (2025)లో ఈ పెట్టుబడుల ప్రవాహం మళ్లీ పుంజుకోవచ్చని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మెరుగుపడనున్న కార్పొరేట్ కంపెనీల పనితీరు ఇందుకు దోహదపడనుందని వెంచురా సెక్యూరిటీస్ రీసెర్చ్ విభాగ అధిపతి వినీత్ బోలింజ్‌కర్ అన్నారు. అయితే, మన మార్కెట్లో చాలా కంపెనీల షేర్లు ఇప్పటికీ అధిక ధరల వద్ద ట్రేడవుతుండటంతో పాటు ఆసియాన్, లాటిన్ అమెరికా మార్కెట్లలో షేర్లు ఆకర్షణీయ ధరలకు లభిస్తుండటం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ముప్పు, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ సహా అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు, ట్రంప్ సుంకాల వడ్డన వంటి పరిణామాలు మన మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పరిమితం చేసే ప్రమాదమూ లేకపోలేదన్నారు. డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఈ నెల 24 నాటికి మన ఈక్విటీల్లో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,052 కోట్లుగా నమోదయ్యాయి. డెట్ మార్కెట్లో మాత్రం రూ.1.12 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టారు. కాగా, 2023లో ఎఫ్‌పీఐలు మన ఈక్విటీల్లో నికరంగా రూ.1.71 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం సంవత్సరం (2022)లో రూ.1.21 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. 2019 నుంచి 2021 వరకు వరుసగా పెట్టుబడులు పెంచుకుంటూ వచ్చారు. ఈ ఏడాది విషయానికొస్తే, జనవరి, ఏప్రిల్, మే, అక్టోబరు, నవంబరుల్లో




పెట్టుబడులను భారీగా వెనక్కి తీసుకున్నారు. కేవలం అక్టోబరు, నవంబరులో మొత్తం రూ.1.16 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, సవాళ్ల నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) భారీగానే వచ్చాయి. ఈ జనవరి నుంచి నమోదైన నెలవారీ ఎఫ్‌డీఐల సగటు 450 కోట్ల డాలర్ల పైమాటే. 2025లోనూ ఎఫ్‌డీఐల జోష్ కొనసాగనుందని.. మోదీ సర్కారు వ్యాపార, పెట్టుబడి సానుకూల విధానాలతో పాటు భారత్‌లో పెట్టుబడులపై ఆకర్షణీయ రిటర్నులు లభిస్తుండటం, చౌకగా నిపుణులు లభిస్తుండటం, సులభతర నియమావళి, అనుమతులకు సింగిల్ విండో సిస్టమ్, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకాలు ఇందుకు దోహదపడనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జనవరి-సెప్టెంబరు కాలంలో దేశంలోకి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలు 4,213 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. 2023లో ఇదే కాలానికి వచ్చిన 2,973 కోట్ల డాలర్లతో పోలిస్తే ఈ ఏడాది పెట్టుబడులు 42 శాతం పెరిగాయి. గడిచిన 10 ఆర్థిక సంవత్సరాల్లో (2014-2024) దేశంలో వచ్చిన ఎఫ్‌డీఐలు అంతక్రితం పదేళ్లతో పోలిస్తే 67 శాతం వృద్ధి చెంది 99,100 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. కాగా, 2004-2014 మధ్యకాలంలో దేశీయ తయారీ రంగంలోకి వచ్చిన ఈక్విటీ ఎఫ్‌డీఐలు 9,800 కోట్ల డాలర్లుగా నమోదుకాగా.. 2014-2024 కాలానికి 69 శాతం వృద్ధితో 16,500 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఈ శతాబ్దంలో ఇప్పటివరకు (2000-24) వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు లక్ష కోట్ల డాలర్ల మైలురాయిని దాటాయి.

# వచ్చే 8-10 ఏళ్లు

# ఇదే ట్రెండ్ కొనసాగే చాన్స్

**ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ నివేదిక వెల్లడి**


హైదరాబాద్ : భారతీయ కుటుంబాలు దీర్ఘకాలిక పొదుపు కోసం ఈక్విటీలపై ఆధార పడే ట్రెండ్ ఏటేటా పెరుగుతూ వస్తోందని బ్రోకరేజీ సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ వెల్లడించింది. దేశీయ కుటుంబాల పొదుపులో ఈక్విటీల వాటా 2016 ఆర్థిక సంవత్సరంలో 17 శాతంగా ఉండగా.. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం నాటికి దాదాపు 31 శాతానికి చేరుకుందని నివేదికలో వెల్లడించింది. అంటే, 8 ఏళ్లకు పైగా కాలంలో ఈక్విటీ వాటా దాదాపు రెట్టింపైంది. ఈక్విటీల్లో వీరి పెట్టుబడుల పెరుగుదల ట్రెండ్ వచ్చే 8-10 ఏళ్లపాటు కొనసాగవచ్చని అంచనా వేసింది. బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ ఆదాయం తగ్గడం, సామాజిక భద్రత పథకాల లేమితో పాటు డిజిటల్ పెట్టుబడి వేదికలు అందుబాటులోకి రావడంతో కుటుంబాలు సంప్రదాయ పొదుపు సాధనాలైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జీవిత బీమా పథకాల నుంచి ఈక్విటీల్లో పెట్టుబడుల వైపు దృష్టి మళ్లిస్తున్నారని నివేదికలో పేర్కొంది. గడిచిన కొన్నేళ్లలో భారత స్టాక్ మార్కెట్ల బలమైన పనితీరు కూడా కుటుంబాలను ఆకర్షిస్తోందని అంటోంది. దాంతో కుటుంబాలు ఈక్విటీల్లో నేరుగా లేదా మ్యూచువల్ ఫండ్ల ద్వారా పెట్టుబడులు పెడుతున్నారు. నివేదికలోని మరిన్ని విషయాలు.. 2016-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో దేశీయ ఈక్విటీల్లో పెట్టుబడులు ఏటేటా 22 శాతం చొప్పున వృద్ధి చెందాయి. మన ఈక్విటీల్లో దేశీ ఇన్వెస్టర్ల వాటా క్రమంగా పెరుగుతుండటంతో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల (ఎఫ్‌పీఐ)పై ఆధారం తగ్గుతోంది. దాంతో ఎఫ్‌పీఐలు భారీగా అమ్మకాలకు పాల్పడినప్పటికీ మన మార్కెట్ తట్టుకోగలుగుతోంది. 2019 మార్చి నుంచి బీఎసఈ 500 సూచీ కంపెనీల షేర్లలో ఎఫ్‌పీఐ వాటా 2.7




శాతం మేర తగ్గింది. మన మ్యూచువల్ ఫండ్లు సహా దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 4 శాతం పెరిగింది. 2016-24 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో డీమ్యాట్ ఖాతాలు 39 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్)ను నమోదు చేయగా.. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ఖాతాల సీఏజీఆర్ 19 శాతంగా ఉంది. ఇదే కాలంలో ఒక్కో డీమ్యాట్ ఖాతాలోని ఈక్విటీ షేర్ల రిటైల్ హెూల్డింగ్ తగ్గింది. మార్కెట్లో కేంద్రీకృత ఈక్విటీ ఆస్తులు తగ్గుముఖం పడుతుందనడానికి ఇదే సంకేతం. మార్కెట్ పరిధి విస్తృతమవుతోంది. ప్రస్తుతం వ్యక్తిగత ఈక్విటీ పెట్టుబడుల్లో 27 శాతం ద్వితీయ, తృతీయ శ్రేణి నగరవాసులకు చెందినవే. మ్యూచువల్ ఫండ్లు స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడులకు మొగ్గుచూపుతుండగా.. ఎఫ్‌పీఐలు మాత్రం అధికంగా లార్జ్‌క్యాప్స్‌కే కట్టుబడి ఉంటున్నాయి. భవిష్యత్‌లో కుటుంబ పొదుపులో

## వైసీపీ నేతలు అవి కూడా ఆక్రమించారు..

# టీడీపీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు



కడప: ప్రజల కోసం పనిచేయాలనే ఆలోచన కడప మేయర్ సురేష్ బాబుకు ఎంతమాత్రం లేదని ఒక నియంతలా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఇవాళ(సోమవారం) కడపలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ.. కడప కార్పొరేషన్ సమావేశం ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. అజెండాలో చర్చ జరగకుండా బిల్లులు ఆమోదం చేసుకున్నారని చెప్పారు. ఇలాంటి సమావేశానికి ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఒక మహిళ ఎమ్మెల్యే అంటే ఈ మేయర్‌కు గౌరవం లేదని మండిపడ్డారు. కడప కార్పొరేషన్ రాయించుకున్నట్లు వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ అచ్చోసిన ఆంబోతులా మేయర్‌ను వదిలేసిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు హంగామా చేశారని అన్నారు. వైసీపీ నేతలు గుడి, మసీదు, చర్చి స్థలాలు ఆక్రమించారని ఆరోపించారు. కార్పొరేటర్లు టీడీపీలో చేరారని జీర్ణించుకోలేక మేయర్ కుర్చీ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఈ మేయర్‌కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. కనీసం వీధి కుక్కలను అరికట్టలేని పరిస్థితి కార్పొరేషన్‌లో ఉందని అన్నారు. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక చర్చ జరగకుండానే బిల్లులు ఆమోదం చేసుకున్నారని ఆగ్రహించారు. మేయర్ కుటుంబ సభ్యులు నిబంధనలకు వ్యతిరేకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. 54 అంశాలు చర్చ జరగకుండా ఆమోదించుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ సమావేశం ఇలా ముగించడం సిగ్గుచేటని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. కాగా.. కడప నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉద్రిక్తంగా సాగింది. ఈ సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ పాలకవర్గం, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. గత సమావేశాల్లో వైసీపీ మేయర్ సురేష్ బాబు తనకు కుర్చీ వేయకుండా అవమానించారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా సమావేశాలకు ముందు కార్పొరేషన్ ఆఫీసు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కడప కార్పొరేషన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. కాగా ఇటీవల వైసీపీనుంచి టీడీపీలో 8 మంది కార్పొరేటర్లు చేరారు.

# మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం..




హనుమకొండ : నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా ప్రధాని అయినా ఊరి గురించే ఆలోచించిన వ్యక్తి పీవీ అని అన్నారు.

### ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలన్నారు. మత విశ్వాసం ఏసు ప్రభువు ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి అందరూ బాగుండాలని ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రేవంత్ సీఎం కావడానికి కారణమిదే..

## సంచలన విషయాలు బయటపెట్టిన హరీష్‌రావు



వరంగల్ : మాజీ సీఎం కేసీఆర్ నిర్మించ తలపెట్టిన 24 అంతస్తుల ఎంజీఎం ఆస్పత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. 2023 అక్టోబర్ నెలలో ఎలా ఉందో ఇప్పుడు కూడా అదే పరిస్థితి..ఏమాత్రం పురోగతి లేదని అన్నారు. ఏడాది వ్యవధిలో 16 శాతం పనులు పూర్తి చేసే తీరికలేదని చెప్పారు. ఇవాళ(సోమవారం) వరంగల్‌లో హరీష్‌రావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తానంటున్న రేవంత్ రెడ్డి ఆస్పత్రి నిర్మాణాన్ని ఆపారని మండిపడ్డారు. ఎంజీఎం ఆస్పత్రి నిర్వహణ పూర్తిగా ఫెయిల్ అయిందని చెప్పారు. యుద్ధప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం పూర్తిచేయాలని.. లేకపోతే పోరాటాలు చేస్తామని అన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను ఆపడం దద్దమ్మ పని అని విమర్శించారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే రేవంత్ రెడ్డి పని అని ఎద్దేవా చేశారు. ఆస్పత్రి నిర్మాణం ఆపడం ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో ఎంతోమంది సీనియర్లను తొక్కుకుంటూ వచ్చి సీఎం అయ్యారని హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్‌లో పుట్టి.. పెరిగిన నాయకులను తొక్కి సీఎం అయ్యాడని సంచలన ఆరోపణలు చేశారు. ఏ పార్టీలో ఉన్నా తొక్కుడు పదవులు పైన ఎక్కడం ఆయన నైజమని విమర్శించారు. ఎల్లకాలం ఇలాంటి సంస్కృతి సాగాదని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ క్రూరమృగాల మధ్య నుంచి వచ్చానని కిరాతకంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పేదలను, రైతులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 41 శాతం క్రైం రెట్ పెరిగిందని గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి సాధించిన ప్రగతి

# రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని,



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. "తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది". సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%ొ% ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%ొ% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

### ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

### జగిత్యాలకే పరిమితం కాను..

మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా%ొ%. తను కేవలం జగిత్యాలకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త

# ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..



సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్ అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబడుతుండని మండిపడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు.

### రేవంత్ పాలనలో క్రైమ్ రేట్ 41శాతం పెరిగింది..

రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు.

### కోతలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి

ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ.75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణ మాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో లాభాల పంటలు

## టమోటా తోటలో మురళి

సోమల, : వ్యవసాయం అంటే ఇష్టపడే మురళి బీకాం పూర్తి కాగానే వ్యవసాయంపై దృష్టి సారించారు.ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.సోమల మండలం కరకమందకు చెందిన మురళి పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించేశారు.10ఎకరాల్లో టమోటా, చెరకు, దోస పంటలను విడతల వారీగా సాగు చేయడం మొదలెట్టారు. ప్రతి పంటకు విత్తన శుద్ధి కోసం బీజామృతం, పంట ఎదుగుదలతో పాటు పురుగుల నివారణకు ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాలను తయారు చేసుకుని వినియోగించారు.తక్కువ వ్యయంతో పాటు అందుబాటులో లభ్యమయ్యే వస్తువులతో ఇవన్నీ తయారు చేసుకుంటున్నారు.పంటల నాణ్యత బాగుండడంతో మంచి ధరలు లభిస్తున్నాయి.ఏటా టమోటాలోనే మురళి రూ.లక్షలు సంపాదిస్తున్నారు.కోలారు,వడ్డిపల్లె, పలమనేరు మార్కెట్లకు టమోటాలను తరలించి మంచి ధర పొందుతున్నారు. సేంద్రియ ఉత్పత్తులతో మన ఆరోగ్యానికి భరోసాగా వుంటుందంటున్నారు.

### అభ్యుదయ రైతు హరికృష్ణ



పెనుమూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా గోఆధారిత వ్యవసాయంతో అత్యధిక దిగుబడులు సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు పసపల హరికృష్ణారెడ్డి. పెనుమూరు మండలం దాసరపల్లెకు చెందిన హరికృష్ణారెడ్డి తన మూడెకరాల పొలంలో జామ, నేరేడు, నిమ్మ, సపోటా, మామిడి, అరటి పంటలను సాగు చేస్తున్నారు.మరోవైపు దేవీ వరి వంగడాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు.రైతు సాధికార సంస్థలో చిరుద్యోగిగా కొనసాగుతూనే పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులో పంటలు పండిస్తున్నారు.దేశీయ ఆవులు పట్టుకుని బీజామృతం, జీవామృతం, ఆచ్చాదన, వాపన వంటి ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. జామసాగులో పేరుమోసిన హరికృష్ణారెడ్డి చందన మాధురి అనే రకం సాగుచేస్తూ ఎకరానికి 15 నుంచి 20 టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు.చిరు ధాన్యాలు పండించి అత్యధిక ఆదాయం పొందుతున్నారు. పండించిన పంటలను మద్రాసు, బెంగళూరు, హైదరాబాదు, నంద్యాల, కడప, నెల్లూరు వంటి నగరాలకు పంపి మార్కెట్ చేసుకోగలుగుతున్నారు.వ్యవసాయంలో రసాయన ఎరువులు,మందులు, కలుపు మందుల వాడకం తగ్గించేందుకు వివిధ సంస్థలతో కలిసి ప్రకృతి వ్యవసాయ విధానాన్ని, గో ఆధారిత వ్యవసాయ పద్ధతులను విద్యార్థులకు, మహిళా సంఘాలకు, రైతులకు నేర్పిస్తున్నారు.ఇందుకోసం పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేశారు. హరికృష్ణారెడ్డి కృషిని గుర్తించిన లయన్స్ క్లబ్, జిల్లా ఉద్యానశాఖ, జిల్లా వ్యవసాయశాఖ, రైతునేస్తం ఫౌండేషన్ ఆయనకు పురస్కారాలు అందించాయి.

### సిరులు కురిపిస్తున్న తైవాన్

పెద్దపంజాణి,: పెద్దపంజాణి మండలంలోని లింగాపురం వద్ద సాగవుతున్న తైవాన్ రకం జామ పంట సిరులు కురిపిస్తోంది. పలమనేరుకు చెందిన డాక్టర్ బలరాం కుటుంబం లింగాపురం వద్ద తమ పొలంలో ప్రయోగాత్మకంగా తైవాన్ రకం జామను సాగు చేయిస్తోంది.వారి తరపున పని చేస్తున్న మునిరాజు దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగు చేశాడు. కర్ణాటక రాష్ట్రం నుంచి వంగడాన్ని తెప్పించారు. ఎకరానికి దాదాపు వెయ్యి మొక్కల వంతున 4500మొక్కలను పెంచుతున్నారు. ఒక్కో మొక్క వంద రూపాయలతో కొనుగోలు చేసిన ఈ తైవాన్ రకం జామ మొక్కలు నాటిన ఆరునెలలకు కాయలు కాస్తాయి.దాదాపు ఏడాది పొడవునా కాయలు కాస్తూనే ఉంటాయని మునిరాజ చెప్పారు. మొక్కలు నాటిన మొదటి ఏడాదిలోనే దాదాపు రూ 15 లక్షలకు పైగా ఆదాయం వచ్చిందన్నారు.దాదాపు 12 ఏళ్ళపాటు కాయలు కాస్తాయన్నారు. కోసిన కాయలను వ్యాపారులు తోటవద్దకే వచ్చి తీసుకుపోతుంటారని, లేని పక్షంలో పలమనేరు, కోలారు, బెంగళూరు, చెన్నై, విజయవాడ మార్కెట్లకు తరలిస్తుంటామన్నారు.ఎటువంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకునే ఈ పంట ధరలు కూడా నిలకడగా ఉంటాయన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710